

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 14 | అక్టోబర్ | 2025 | పేజీలు : 20




# ఆగం చేసిన అకాల వర్షం

ఆదుకునేది ఎవరు

హక్కున చేర్చుకునేదేవరు

చేతి కందిన పంట నీళ్ల పాలు

గుండెను తట్టిన గుబులే

ఎవరిని కదిలించిన కన్నీరే

మొక్కజొన్న రైతుల ఆవేదన వినేది ఎవరు

రైతుల కన్నీళ్లను తుడిచేదెవరు

మార్కెట్ యార్డులో చిందరవందరగా

ఎక్కడ చూసినా మొక్కజొన్నలే

నర్సంపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ ( సూర్య ): వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా గత రాత్రి కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు.రాత్రి కురిసిన వర్షం రైతులకు కన్నీరే మిగిల్చిందని చెప్పవచ్చు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్లపాలయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఏ రైతు గుండెను తట్టిన గుబులతో నిండిపోయింది. ఏ రైతన్నను కదిలించిన కన్నీరే వస్తుంది. నర్సంపేట మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి రెండు మూడు రోజులలో పంట అమ్ముడుపోయి డబ్బులు చేతులకు వస్తాయనుకున్న సమయానికి మిగతా 2లో..

## 251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ

# ఆలయాభివృద్ధి

శాశ్వత అభివృద్ధి పనుల ద్వారా భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది

వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 13 (మేజర్ న్యూస్): అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేయనున్నట్లు వరంగల్ ఇన్ ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంకు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, మిగతా 2లో..

## మేడారం జాతరలో అభివృద్ధి పేరుతో

# జరుగుతున్న దోపిడీ

మంత్రుల కాంట్రాక్టుల రగడను తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆదివాసీ అస్తిత్వంపై పెత్తందారుల దాడిని ఆపాలి

ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి



2 లో

## నాయకుల అభిప్రాయం మేరకు

# నూతన అధ్యక్షుల ఎంపిక

దేశవ్యాప్తంగా డీసీసీ ఎంపికలో నూతన ఒరవడికి ఏఐసీసీ శ్రీకారం

ప్రతిపక్షాల దుష్ప్రచారాలను కాంగ్రెస్ నేతలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి

బాకీ కార్డులకు దోఖా కార్డులతో దీటైన రీతిలో ప్రజలకు అవగాహన కల్పించాలి




3 లో

# 251 కోట్లతో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధి




మొదటి పేజీ తరువాయి..

హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, మహబూబాబాద్పార్లమెంటు సభ్యులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ది పనులు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణలో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని, అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను






90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు. పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని పేర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న దోపిడీ

ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 13 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల్లో చోటుచేసుకుంటున్న అవకతవకలు, కాంట్రాక్టర్ల కమిషన్లు, మంత్రుల మధ్య బహిరంగ టెండర్ల రగడపై బడే నాగజ్యోతీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. మేడారం జాతర ఖ్యాతిని మంట గ లుపుతున్న పాలకులు కేవలం కమిషన్లు, కాంట్రాక్టుల కోసమే పాలకులు, మంత్రులు హడావిడి చేస్తున్నట్లు కనిపిస్తోంది. 71 కోట్ల విలువైన టెండర్ల విషయంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల మధ్య విభేదాలు, ఫిర్యాదులు బహిరంగంగా బయటపడటం ఈ దోపిడీకి నిదర్శనం అని బడే నాగజ్యోతీ ఆరోపించారు. సంస్కృతి పట్ల నిర్లక్ష్యం మేడారం జాతర అనేది యావత్ దేశ ప్రజల విశ్వాసం మరియు ఆదివాసీ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీక. కానీ, పనుల కేటాయింపులో పెత్తందారుల, పెట్టుబడిదారుల జోక్యం పెరిగి, సమ్మక్క-సారలమ్మ పౌరుషాన్ని, కొమురం భీం వారసత్వాన్ని ప్రశ్నించే విధంగా ఈ జాతరను కేవలం 'లాభార్జన జాతర'గా మార్చే ప్రక్రియ నడుస్తోంది ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల ఆచారాలను, ఆదివాసీ సంప్రదాయాలు, పూజారుల సలహాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ, క్షేత్ర స్థాయిలో టెండర్లు, పనుల కేటాయింపులో ఆదివాసీ సంఘాల కు, పూజారులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం శోచనీయం అని అన్నారు. సాంస్కృతిక అస్తిత్వం ప్రశ్నార్థకం గా మారిందని ఆదివాసీ తల్లుల పైన జరుగుతున్న ఈ దోపిడీని ఆదివాసీ సంఘాలు, పూజారులు, మేధావులు మరియు యువత ప్రశ్నించకపోతే, రాబోయే తరాలకు మేడారం జాతర యొక్క ఉత్తమ అస్తిత్వం, పవిత్రత ప్రశ్నార్థకంగా మిగులుతుంది దాని బడే నాగజ్యోతీ అన్నారుఇప్పటికైనా టెండర్ల పారదర్శకతపై విచారణఇచ్చి మేడారం అభివృద్ధి పనుల టెండర్ల కేటాయింపులో జరిగిన రగడ, ఆరోపణలపై తక్షణమే పారదర్శకమైన, ఉన్నత స్థాయి విచారణ జరపాలి అని డిమాండ్ చేశారు. మంత్రుల జోక్యాన్ని నియంత్రించి జాతర పనుల్లో కాంట్రాక్టర్ల జోక్యం, అనవసర రాజకీయ పెత్తనాన్ని ముఖ్యమంత్రి నియంత్రించి, పనులు సకాలంలో, నాణ్యతతో జరిగేలా చూడాలనీ డిమాండ్ చేశారు. ఆదివాసీల భాగస్వామ్యం గల మాస్టర్ ప్లాన్ అమలు, పనుల పర్యవేక్షణలో ఆదివాసీ పూజారులు మరి యు విశ్వసనీయ ఆదివాసీ సంఘాల ప్రతినిధులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సంస్కృతికి భంగం వాటిల్లకుండా చర్యలు పనులన్నీ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా, గిరిజన శిల్పకళ, నిర్మాణ శైలిని ప్రతిబింబించేలా ఉండేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. మేడారం జాతరకు 150 కోట్లు నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప, అభివృద్ధి మాత్రం ఎక్కడ కనబడడం లేదని ఆమె ప్రభుత్వం పై మండిపడ్డారు. మేడారం జాతర సమీపిస్తున్న కొద్ది జాతరలో ఇంతవరకు పనులు ప్రారంభం కాకపోవడం, 90 రోజుల్లో పనులు సాధ్యమయ్యేనా అనే అనుమానాలు ఆదివాసి బిడ్డలు వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. మేడారం జాతరను కాంట్రాక్టర్ల కబంధ హస్తాల నుండి, స్వార్థపరులైన రాజకీయ నాయకుల నుండి కాపాడాల్సిన చారిత్రక బాధ్యత ప్రభుత్వం పై ఉందని స్పష్టం చేశారు.

## ఆగం చేసిన అకాల వర్షం

### నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకొని

### తడిసిన మొక్కజొన్నను కొనుగోలు చేయాలి

మొదటి పేజీ తరువాయి..



మొక్కజొన్న రైతులను వర్షుడు కాటేశాడు. రాత్రి కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్నలు అధిక స్థాయి లో వర్షపు వరదలో కొట్టుకుపోయయి. కొట్టుకపోయిన మొక్కజొన్నలను దగ్గర కు చేస్తూ మా ఆవేదన వినేది ఎవరు......? మా కన్నీళ్లను తుడిచేది ఎవరు.......? అని రైతులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి నష్టపోయిన రైతును ఆదుకోవాలని మొక్కజొన్న రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.





# నీటిపారుదల శాఖపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు





## ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య ): నీటిపారుదల శాఖపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మహబూబాబాద్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే మురళి నాయక్ హెచ్చరించారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఎమ్మెల్యే లు క ఇరిగేషన్ శాఖ పై దృష్టి సారించలేదు. కనీసం ఇరిగేషన్ అధికారుల తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయలేదు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యే గా గెలిచినప్పటి నుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ లు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు సీఎం రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తుందన్నారు. గతంలో నిర్మించిన కెనాల్ లో డిబిఎం కెనాల్ పూడికతో నిండి చెట్ల పొదల ముళ్ళ పొదలతో నిండిపోయి డిబిఎమ్ కెనాల్ ద్వారా నీరు వెళ్ళడానికి ఇకనుండి కెనాల్ లో పూడిక నిలువలు ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అలాంటి ఘటనలు పునరావృతం అయితే అధికారులపై చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్ ఈ రామకృష్ణ,ఈఈ వీరస్వామి, ఈఈ అప్పయ్య, ఏఈఈ శ్రావణి పాల్గొన్నారు.

# నాయకుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్ష ఎంపిక

**దేశవ్యాప్తంగా డీసీసీ ఎంపికలో నూతన ఒరవడికి ఏఐసీసీ శ్రీకారం**

**ప్రతిపక్షాల దుష్ప్రచారాలను కాంగ్రెస్ నేతలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి**

**బాకీ కార్డులకు దోఖా కార్డులతో దీటైన రీతిలో ప్రజలకు అవగాహన కల్పించాలి**

హనుమకొండ టౌన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని వరంగల్, హనుమకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాల అబ్జర్వర్ లుగా విచ్చేసిన దుర్గం భాస్కర్, మసూద్, రేణుక కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్ లు పాల్గొన్నారు. సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,శ్రీ కే ఆర్ నాగరాజు , ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ లు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, కార్యకర్తల సూచనలు,అభిప్రాయాలు కీలకం అని అన్నారు. నూతన జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకం విషయంలో రానున్న ఎన్నికలు బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గుజరాత్ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అదే తరహాలో దేశ వ్యాప్తంగా డీసీసీ ఎంపిక ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి స్వేచ్ఛాయుత వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకంలో తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని తెలిపారు.

అనంతరం హనుమకొండ జిల్లా మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు. రానున్న గ్రామ,మండల,జిల్లా స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం క్షేత్ర స్థాయిలో కృషి అవసరమని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాకి కార్డు పేరుతో ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతి కాంగ్రెస్ నాయకుడు దోఖా కార్డు పేరుతో సరైన సమాధానం ఇవ్వాలని 10 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 22 నెలల్లో ఏమి చేయనట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్, ఈ వి శ్రీనివాస్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ ,పోతుల శ్రీమాన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,జిల్లా విభాగాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






# ప్రజలకు జవాబుదారిగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన కమిషనర్**

**వివిధ విభాగాలకు సంబంధించి 70 ఫిర్యాదుల స్వీకరణ**



వరంగల్ టౌన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: ప్రజ లకు జవాబుదారిగా గ్రీవెన్స్ సమస్యల పరిష్కారం జరగా ల్సిన అవసరం ఉందని బల్ది యా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్క రించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకార కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 22, 23 న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): నవంబర్ 22,23 న విజయవాడ లో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా వికాస వేదిక సాహిత్య సేవా సంస్థ అధ్యక్షులు కొంపెల్లి రామయ్య, కార్యదర్శి మహమ్మద్ జహీరుద్దీన్ లు తెలిపారు. మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లా ల మల్లెతీగ సాహితీ సేవా సంస్థల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్ర మంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు గోడపత్రికను వారు ఆవిష్క రణ చేశారు. ఉత్సవాలలో అందరూ పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు. గాజుల భారతి,సాధనాల. వెంకటస్వామి నాయుడు, లెనిన్. శ్రీనివాస్ లు ఉన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రజావాణికి 80 దరఖాస్తులు



వరంగల్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరే ట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

### స్వీకరించిన 80 అర్జీలలో

అధికంగా రెవెన్యూ 40, జిడబ్ల్యూఎం సి 6, హౌసింగ్ 4,డి ఆర్ డి ఓ 4, మిగతా 26 దరఖాస్తులు రాగా వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వారి పిల్లలకు చరవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యూ ఓ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



తాడ్వాయి అక్టోబర్ 13మేజర్ న్యూస్ సూర్య మండలంలో రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.వివరాల ప్రకారం మండలంలోని బోటిలింగాల గ్రామానికి చెందిన ఊకే సారయ్య,(25)ఆగబోయిన మల్లేష్(30)లు వ్యక్తిగత పని మీద గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు.పసర చేరుకొని వ్యక్తిగత పనులు పూర్తి అయిన వెంటనే తిరుగి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పిల్లర్ కు ఢీకొట్టీ కింద పడిపోయారు. బలమైన గాయం తగలడంతో ఊకే సారయ్య అను యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.మల్లేష్ తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయాడు. మల్లేష్ ను 108 ద్వారా మెరుగైన వైద్య సేవల కోసం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ చేయాలి

### ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య): ప్రత్యేక అధికారులు అన్ని వసతి గృహాలను తనిఖీ చేయాలని, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి ఆయన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో సోమ, మంగళ, బుధవారాల్లో , మూడు రోజులు ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి, పరిసరాలను పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేసి, వసతి గృహాలలో ప్రస్తుత పరిస్థితులను గమనించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక అధికారులు వారి పర్యటన కార్యక్రమంలో పక్కాగా వసతి గృహాల నిర్వహణ తనిఖీలు చేసి నివేదికను సమర్పించాలని అన్నారు. విద్యార్థిని ,విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనలో అందించి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు, షెడ్యూలు ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించే ఈ విధంగా వసతి గృహాల ప్రిన్సిపల్లను, వార్డెన్లు, టీచర్లను ఆదేశించాలని ఆయన సూచించారు.మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన ఎస్. నారాయణ ఎడ్జెర్ల గ్రామంలోని మండల ప్రజపరిషత్ ప్రాథమికోన్నత పాటశాలలో వివిధ పనులకు సంబందించిన పనులకు గాను ఎటువంటి మినహాయింపు లేకుండా బిల్లులను ఇప్పించగలరని కోరారు.బెస్ట్ అవేలబుల్ స్కీం ద్వారా అడ్మిషన్ పొందిన జిల్లాకు చెందిన విద్యార్థుల తల్లి తండ్రులు తమ పిల్లలు ఈ స్కీం ద్వారా అడ్మిషన్ పొంది వివిధ ప్రైవేట్ పాటశాలల్లో





చదువుతున్నారని అట్టి మా పిల్లల యొక్క ఫీజులు ప్రభుత్వం ద్వారా సకాలంలో చెల్లింపు జరగకపోవడం వలన విద్యార్థులను ప్రైవేటు పాటశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఉన్నతాదికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాపరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంటిజెంట్ వర్కర్స్ 2021-2022 సంవత్సరము తర్వాత అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి జీతభత్యాలు లేవని తమ యొక్క జీతభత్యాలు ఇప్పించగలరని కోరారు. నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామానికి చెందిన ఆమంచి లక్ష్మి తనకు ఇందిరమ్మ కమిటీ తీర్మానం ద్వారా ఇందిరమ్మ ఇంటికి ఎంపిక అయ్యాయని దయతో అధికారులు ఇందిరమ్మ ఇంటికి సంబందించిన ఉత్తర్వులను ఇప్పించగలరని కోరారు.వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న 46 దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సంబంధిత విభాగానికి పంపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ హరిప్రసాద్, పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, వెల్ఫేర్ అధికారిని సబిత, ఎస్సీ, బిసి వెల్ఫేర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, లిడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాఘవరెడ్డి, వినోద్, జిల్లాలోని మున్సిపల్ కార్యాలయల మేనేజర్లు, డిప్యూటీ తహసిల్దార్లు, అన్ని విభాగాల సిబ్బంది ఈ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 15 లక్షల వ్యయంతో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కటాక్షపూర్ కాజ్ వే నిర్మాణం పై నేషనల్ హైవేస్, సాగునీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్: వరంగల్ ములుగు ప్రధాన రహదారిలో ఉన్న కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణ పనులను రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణానికి సంబంధించి సాగునీటి పారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కటాక్ష పూర్ చెరువులోకి వరద నీరు ఎక్కడి నుండి వస్తుందని, కాజ్ వే నిర్మాణం చేపట్టడానికి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై సాగునీటిపారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కటాక్ష పూర్ చెరువులోకి ఎగువ ప్రాంతంలో ఉన్న మల్లంపల్లి వైపు నుంచి నీరు వచ్చి చేరుతుందని దీంతో చెరువులో నీరు ఎక్కువగా ఉండి కిందకు ప్రవహిస్తుందని సాగునీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. కటాక్ష పూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతిరోజు చర్యలు చేపడుతున్నట్లు జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ కు తెలిపారు. పైనుండి వస్తున్న వరద నీరు కారణంగా రహదారి దెబ్బతింటుందని పేర్కొన్నారు. కాజ్ వే నిర్మాణానికి ఎన్ని రోజుల



సమయం పడుతుందని ఇరు శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కటాక్ష పూర్ వద్ద ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి ప్రవాహాన్ని మళ్లించడం ద్వారానే కాజ్ వే నిర్మాణ పనులు సాధ్యమవుతుందన్నారు. కాజు వే నిర్మాణం కోసం కటాక్ష పూర్ చెరువు పై నుండి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎలా కట్టడి చేయవచ్చునో సాగునీటి పారుదల శాఖ అధికారులు సమగ్ర వివరాలను అందజేయాలని తెలిపారు. వీలైనంత తొందరగా కాజ్ వే నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జాతీయ రహదారుల శాఖ డిఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్, సాగునీటిపారుదల శాఖ డిఈ సునీత, ఏఈ వేణుగోపాల్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల విజ్ఞప్తులను వేగవంతం గా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్: ప్రజలు అందజేసిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు పింకేష్



కుమార్, బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి 38 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును సమగ్రంగా సమీక్షించి సంబంధిత అధికారులకు అందజేయడం జరుగుతుందని, సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలిపారు. గ్రీవెన్స్ డే లో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ లు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి వసంత, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర



రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో భారీ వర్షాల కురుస్తునందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. అధికారులు క్షేత్రసాయిలోనే ఉంటూ నిత్యం పరిస్థితిని గమనిస్తూ ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకొని ప్రజల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువలు, లో లెవెల్ వంతెనలు, బ్రిడ్జిలు తదితర ప్రదేశాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున సామాన్య ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపల వేటకు వెళ్లకూడదని, గొర్రెలు, పశువుల కాపర్లు, వ్యవసాయదా రులు (రైతులు) స్వీయ రక్షణ చర్యలు పాటిస్తూ ఉండాలని, రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ సంబంధిత విభాగాల అధికారులందరూ సమన్వయంతో ముందస్తు చర్యలను గైకొని ఏలాంటి పరిస్థితులైన ఎదురుకోవడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఇప్పటికే స్థానిక తహసీల్దారులు, పోలీస్ అధికారులకు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ, ఇరిగేషన్, రహదారులు భవనాల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులను అప్రమత్తం చేసి కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించడం కోసం ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 13 మేజర్ న్యూస్:ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

### వసతి గృహాల నిర్వహణపై సమీక్షా సమావేశం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య): అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ, సంక్షేమ అధికారులు, గురుకులాల ఆర్సిఓలు, డిసిఓలు, విద్యా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల అధికారులతో కలిసి ఫుడ్ సేఫ్టీ, విద్యా విధానం బోధనలు, న్యూట్రిషన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, హెల్త్, కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలోని వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, తదితర అంశాలపై అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య, ఆరోగ్యం, సానిటేషన్, న్యూట్రిషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన విద్య బోధనలు ఆహారం వసతి తరగతి గదుల నిర్వహణ నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక బోధనల ద్వారా ప్రతి సబ్జెక్టుకు అనుగుణంగా చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని, జిల్లాలోని అన్ని వసతి గృహాల నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పిల్లల యొక్క విద్యను మెరుగుపరచడానికి స్టడీ అవర్ లను పెంచాలని, అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అమలు చేస్తూ సామ్, మామ్ పిల్లలపై శ్రద్ధ పెట్టాలన్నారు,విలేజ్ హెల్త్ సానిడేషన్ డే కార్యక్రమాన్ని కొనసాగించాలని అన్నారు.వసతి గృహాలలో నాణ్యమైన కూరగాయలను, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని, రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, పరిసరాలు,డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, కిచెన్ షెడ్, పరిసరాలలో నిత్యం సానిటేషన్ నిర్వహించాలన్నారుప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, వారి పరిధిలో ఉన్న అన్ని వసతిగృహాలను నిత్యం తనిఖీ చేస్తూ గమనిస్తూ ఉండాలని, సూచించారు.వసతి గృహాల నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిఇఓ దక్షిణామూర్తి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, సి.పి.ఓ అశోక్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ పరిహారం డిపాజిట్ చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే భూముల అంశంపై జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఎన్ హెచ్ అధికారులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే ప్రాజెక్టులో భాగంగా భూ సేకరణ పూర్తయిన పరకాల డివిజన్ పరిధిలోని పరకాల, దామెర, శాయంపేట మండలాలకు చెందిన 10 గ్రామాల రైతులకు పరిహారం చెల్లించేందుకు జాతీయ రహదారుల శాఖ డిపాజిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే 163 జి ప్రాజెక్టులో భాగంగా పరకాల డివిజన్ పరిధిలో భూసేకరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో జాతీయ రహదారుల శాఖ వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ , అధికారులు సమావేశమయ్యారు. ఆర్బిట్రేషన్ ఆర్డర్స్ ఇచ్చిన కూడా ఇంకా ఈ మండలాల పరిధిలోని 10గ్రామాలకు చెందిన 110 కేసులలో మొత్తం పరిహారం రూ.7.52 కోట్లు, బావులు చెట్లు తదితర స్ట్రక్చర్ కి సంబంధించి రూ.6.50 కోట్లు రావాల్సి ఉండగా వీటిపై కలెక్టర్ సమీక్షించారు. రైతులకు అందించాల్సిన పరిహారం సంబంధించి త్వరగా డిపాజిట్ చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా పరిహారం పొందిన తర్వాత కూడా కొందరు రైతులు భూమి మోకాపై ఉండి పంటలు వేసుకున్నారని, ఆ భూములను జాతీయ రహదారుల శాఖకు అప్పగించాలని ఎన్ హెచ్ పిడి జిల్లా కలెక్టర్ ను కోరారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సూపరింటెండెట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్ల ను పర్యవేక్షించాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలుపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు.సీజనల్, వైరల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని, వైద్య పరీక్షలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని తెలిపారు. ప్రజావాణి లో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాప్యం తగదన్నారు. సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డి .ఎస్. వెంకన్న, డిఆర్డిఓ వసంత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు ముందస్తు అనుమతి లేకుండా సెలవులపై వెళ్ళొద్దు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 13 మేజర్ న్యూస్:అధికారులు ముందస్తు అనుమతి లేకుండా సెలవులపై వెళ్ళొద్దనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు, విద్యా సంస్థలు, వసతి గృహాలు, అలాగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయం లో ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవుల్లో వెళ్లరాదని సూచించారు. సెలవు కొసం మెసేజ్ చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, మరియు ఫీల్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతన్నకు అపార నష్టం

### అకాల వర్షంతో తడిసి ముద్దయిన మొక్కజొన్న



గూడూరు అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలో మొక్కజొన్న పంట పండించిన రైతుల కు అపార నష్టం జరిగింది రైతులు తాము పండించిన మొక్కజొన్న పంటను రోడ్లపై గత వారం రోజులుగా ఆరబోయగా ఇంకా ఒకటి రెండు రోజుల్లో అమ్మే పరిస్థితి ఉండేదని రాత్రి కురిసిన వర్షానికి మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయని రెండు మూడు రోజుల్లో ఇదేవిధంగా వర్షాలు కురిస్తే తడిసిన మొక్కలు మొలకెత్తి నల్లగా మారే ప్రమాదం ఉందని తాము పంటకు పెట్టిన పెట్టుబడి తమ కష్టం కూడా నీటిపాలు అయిందని రైతులు వాపోయారు.





# మేడారం మహా జాతరకు విద్యుత్ శాఖ పనుల ప్రారంభం

### హాజరైన టీజీ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు, ఉన్నత అధికారులు

### యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ శాఖ పనులు



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 13 (మేజర్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు ప్రఖ్యాతలు ఉన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు విద్యుత్ శాఖ పనులను సోమవారం ప్రారంభించింది. వాస్తు ప్రకారం సోమవారం మంచి రోజు కావడంతో మేడారం సమ్మక్క సారల జాతరకు గడువు సమీపిస్తుండడంతో జాతరకు తరలివచ్చే భక్తులకు, వ్యాపారులకు విద్యుత్ శాఖ నుండి ఏలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు తలెత్తకుండా ఉన్నతాధికారులు ముందస్తు ప్రణాళికలతో పనులు మొదలుపెట్టారు. ఇందులో భాగంగా సోమవారం టీజీ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్లు మోహన్ రావు, మధుసూదన్ లతో పాటు సీఈ రాజు చౌహాన్, ఎస్ఈ మల్సూర్ నాయక్ లు ఈ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మేడారం జాతరకు సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివస్తారు. జాతర సమయంలో మేడారంతోపాటు రెడ్డిగూడెం, ఊరటం, కన్నెపల్లి, కాలపల్లి, పడిగాపూర్, ఎలుబాకా, తదితర చుట్టుపక్క గ్రామాల్లో పెద్ద ఎత్తున భక్తులు విడిచి చేస్తారు. అయితే కోట్లాదిమంది భక్తులకు విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం అందించేందుకు నిరంతర విద్యుత్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ ముందస్తు ప్రణాళికలతో పనులు చేపడుతుంది. ఇందులో భాగంగానే సోమవారం పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. 24/7 విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. మేడారం జాతర విజయవంతనికి విద్యుత్ శాఖ అత్యంత కీలకం. ఇందులో భాగంగానే అధికారులు ప్రణాళికలతో జాతర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సోమవారం విద్యుత్ పనుల ప్రారంభ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ములుగు డిఈ నాగేశ్వరరావు, సదానందం, ఏడిఈ, ఏఈ లు పాల్గొన్నారు.



# సుధాకర్ కు సీపీఐ, ఎస్టీయూ నాయకుల పరామర్శ

పరకాల, అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: టీయూడబ్ల్యూజే హన్మకొండ జిల్లా జనరల్ సెక్రటరీ, ప్రజాపక్షం దినపత్రిక ఉమ్మడి బ్యూరో తోట సుధాకర్ తల్లి తోట వెంకటమ్మ ఈ నెల 5న అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం సీపీఐ, ఎస్టీయూ, అయిప్సో నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట వెంకటమ్మ మృతిపట్ల విచారం వ్యక్తం చేస్తూ ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరారు. సుధాకర్ సోదరులను, కుటుంబాన్ని పరామర్శించి వారి మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపిరెడ్డి సుధాకర్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కామగోని రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు దానం, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, జిల్లా నాయకులు యేషబోయిన శ్రీనివాస్, అయిప్సో జిల్లా నాయకులు డాక్టర్ రాజ్ సిద్ధార్థ, నేదునూరి శ్రీహరి, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.





# సి.పి.ఆర్ తోగుండె కు రక్షణ


## జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ : గుండెపోటు వచ్చిన వ్యక్తులను రక్షించేందుకు సి.పి.ఆర్. పై ప్రతి ఒక్కరు శిక్షణ పొందాలనిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హాల్ లో జాతీయ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సి.పి.ఆర్. కార్యక్రమం పై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్ లతో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు జాతీయస్థాయిలో చేపట్టిన సి.పి.ఆర్. శిక్షణ కార్యక్రమం పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఆకస్మికంగా గుండె పోటు కు గురైన వారిని సి.పి.ఆర్.తో ఏ విధంగా రక్షించుకోవచ్చునో సంబంధిత శిక్షకులు జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా చేసి చూపిస్తూ శిక్షణ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ సి.పి.ఆర్.పై అధికారులు, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న ,డిఆర్డిఓ వసంత, జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు , సిపిఆర్ శిక్షకులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## ట్రాన్స్ఫర్ స్టేషన్ ల పనితీరు మెరుగుపడాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికం గా సందర్శించిన కమిషనర్



వరంగల్ టౌన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: ట్రాన్స్ఫర్ స్టేషన్ ల పనితీరు మెరుగుపడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి నగర పరిధి లోని ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో కొనసాగుతున్న విధి నిర్వహణ ను ఐసిసిసి లో ఏర్పాటుచేసిన కెమెరాల ద్వారా పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు కమిషనర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పోతన నగర్ బాల సముద్రం లో గల ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు అనుసంధానమైన కెమెరాలను ఆ ప్రాంతం లో కొనసాగుతున్న శానిటేషన్ నిర్వహణ విధానాన్ని స్క్రీన్ లపై పరిశీలించారు. ఈ సందర్భంగా చరవాణి ద్వారా సి ఎం హెచ్ ఓ, ఈ ఈ లతో కమిషనర్ మాట్లాడుతూ రెండు ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో హుక్ లోడర్ల పని తీరు ఎలా ఉందని, అవి సరిగా పని చేస్తున్నాయా, చెత్త తరలింపు వాహనాలు ఎక్కువ సమయం ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో ఎందుకు నిలిచి ఉంటున్నాయని అడిగి తెలుసుకొని సూచనలు చేస్తూ చెత్త తరలింపు ఆటో వాహనాలు చెత్త ను డంప్ చేసి వెళ్ళిపోయేలా చూడాలని తెలిపారు. రెండు ట్రాన్స్ ఫర్ స్టేషన్ లలో ఉన్న అన్ని హుక్ లోడర్లు సమర్థవంతం గా పని చేసేలా చూడాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో ఐటి మేనేజర్ రమేష్, ఐసిసిసి ఇంచార్జ్ తేజస్వి, డిజిటల్ ఇంజనీర్ నవ్య, ఆపరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల ఆధారిత వాతావరణ ప్రమాదాల పరిష్కారమే లక్ష్యం

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఏం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్

### ఫౌండేషన్ ఆధ్వర్యం లో ప్రజెంటేషన్

### కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి హాజరైన మేయర్



వరంగల్ టౌన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: వ్యర్థాల ఆధారిత వాతావరణ ప్రమాదాల పరిష్కరమే లక్ష్యం గా పనిచేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమీక్ష కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నగరంలో పర్యావరణ పరిరక్షణ తో పాటు పౌరుల ఆరోగ్యం ఘన వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేయడానికి ప్రముఖ జాతీయ పరిశోధన విధాన సంస్థలతో మార్గదర్శక సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఐ ఐ టి మద్రాస్, శ్రీ రామచంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ వారి భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యర్థాలతో మొదలయ్యే వాతావరణ ప్రమాదాలను, ముఖ్యం గా బహిరంగంగా నిర్వహించే డంప్సైట్ల తో పాటు నిర్వహించబడని వ్యర్థాల నుండి ఉత్పన్నమయ్యే అత్యంత ఉత్పన్నాలను విషపూరిత వాయువులను నిరోధించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్య సమానత్వాన్ని పెంపొందించడం ఈ సహకారం యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. అస్థిర సేంద్రీయ సమ్మేళనాలు కణ పదార్థాలతో కూడిన విష తుల్యపదార్థాలు – మానవ ఆరోగ్యానికి, వాతావరణ స్థిరత్వానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తాయని, ఈ భాగస్వామ్యం ద్వారా, వరంగల్ నగరం లో స్థిరమైన వ్యర్థాల నిర్వహణ,పర్యావరణ ఆరోగ్య పర్యవేక్షణకు ఒక సజీవ ప్రయోగశాలగా మారడం తో పాటు ఇతర పట్టణ స్థానిక సంస్థలకు స్ఫూర్తి గా నిలుస్తాయని అన్నారు. ఇందులో భాగం గా పర్యావరణ కాలుష్యం ప్రజారోగ్య సమస్యలపై దృష్టి సారించి నగరం లో సహకార పరిశోధనను చేపడుతుందని, అదే సమయంలో మెరుగైన వ్యర్థాల నిర్వహణ మరియు బలోపేతం చేయబడిన పర్యావరణ ఆరోగ్య పర్యవేక్షణ వైపు చర్య తీసుకుంటారని తెలిపారు. వ్యర్థాల నిర్వహణకు వరంగల్ ఒక బెంచ్మార్క్ నగరంగా అవతరించడానికి అవకాశం గా నిలుస్తుందని,స్థిరమైన పట్టణ నిర్వహణ పట్ల నిబద్ధత, పౌరుల ఆరోగ్యకరమైన, వాతావరణ–స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో ఈ సంస్థ కార్పొరేషన్ కు సంపూర్ణ సహకారం అందించనుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకు ముందు సంస్థ చేపట్టబోయే కార్యక్రమ వివరాలను ప్రిన్సిపల్ సైంటిస్ట్ దృశ్య మాధ్యమం ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఏ సి పి లు ఖలీల్, ప్రశాంత్, రజిత, శ్రీనివాస్ రెడ్డి ,ఈ ఈ లు రవి కుమార్, మహేందర్, సంతోష్ బాబు ,ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ప్రతిభ గణేశన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రజావాణి కార్యక్రమానికి 80 అర్జీలు**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 80 అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులను వాటి పరిష్కారానికి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డిఆర్డీవో మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని ని మర్యాదపూర్వకంగా కలిసిన పరకాల పట్టణ కాంగ్రెస్ నేతలు



పరకాల, అక్టోబర్ 13, మేజర్ న్యూస్: హనంకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట సోమవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్, పోరండ్ల సంతోష్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-ఛైర్మెన్ డాక్టర్. మడికొండ శ్రీను, నాయకులు బొచ్చు భాస్కర్, ధార్న వేణు, గడ్డం శివ లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# డ్రగ్స్ (మత్తు పదార్థాల)రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**విద్యాసంస్థలు, రైల్వే,బస్ స్టేషన్లు, వివిధ రకాల ప్రజలు సంచరించే ప్రదేశాలలో విస్తృత ప్రచారం కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో డ్రగ్స్ మత్తు పదార్థాలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి, డి.ఎస్.పి, ఎక్సైజ్, అన్ని విద్యాసంస్థల హెచ్ ఓ డి లు, వైద్య ఆరోగ్యశాఖ, తదితర సంబంధిత విభాగాలతో కలిసి డ్రగ్స్ నిర్మూలన పై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారికి ముందస్తు అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ, అంగన్వాడీ కేంద్రాలు,



తదితర సంక్షేమ వసతి గృహాలలో ప్రార్థనా సమయాలలో డ్రగ్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించాలని,జిల్లా లోని రైల్వే స్టేషన్లు బస్ స్టేషన్లు, చికెన్ సెంటర్లు, రెస్టారెంట్లు, పై ప్రత్యేక నిఘా పెట్టి నిత్యం గమనిస్తూ ఉండాలని, సూచించారు. మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో గుడుంబా తయారీ, రవాణా, వినియోగం పై నిఘా పెంచి, చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం పై జరిగే దుష్ పరిణామాలపై ప్రజల ప్రచారం కల్పించాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు గుడుంబా, డ్రగ్స్, ఎన్డిపిఎల్ తదితర పదార్థాలను రవాణా సరఫరా చేసిన వారిని గుర్తించి (1430) కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అన్ని విభాగాల సమన్వయంతో జిల్లాలో డ్రగ్స్, గుడుంబా, మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిఈఓ దక్షిణామూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, జనరల్ హాస్పిటల్ సూపరెంటెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, ఆర్ సి ఓ లు, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, , కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 13 మేజర్ న్యూస్: క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికిసిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అటవీశాఖ సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. కలెక్టర్ స్మాష్లు, ఎస్పీ సర్వీసులు చేయగా సిబ్బంది ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు ప్రదర్శించనున్నారని సీసీఎఫ్ డా ప్రభాకర్ రావు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది సేవలను అభినందించారు. క్రీడలు ఆడటం వల్లమానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, మండల అటవీ అధికారులు, పరిశీలకులు, సామాజిక అటవీ సిబ్బంది, గ్రామ అటవీ కమిటీ



సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జోన్ స్థాయిలో విజేతలకు చివరి రోజు పురస్కారాల పంపిణీ కార్యక్రమం. నిర్వహించనున్నారుప్రారంభ మ్యాచ్ ములుగు, ఆసిఫాబాద్ జిల్లాల జట్లు తలపడ్డాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఐదు జిల్లాల డీఎఫ్ఓలు, అటవీ శాఖ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.





# 300 ఏండ్లు చెక్కు చెదరకుండా

# మాస్టర్ ప్లాన్ తో అభివృద్ధి పనులు

**90 రోజులలో పక్కా ప్లాన్ తో పనులు పూర్తి చేస్తాం**

**మేడారం వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు**

**రెవెన్యూ,గృహ నిర్మాణ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్క**



తాడ్వాయి అక్టోబర్ 13మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసీల ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మ దేవతల గద్దెల ఆవరణలో మాస్టర్ ప్లాన్ తో చేపడుతున్న అభివృద్ధి పనులు 300 ఏళ్ల చెక్కు చెదరకుండా ఉండే విధంగా పనులు చేపడతామని రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనుసరి అనసూయ(సీతక్క) మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ శబరీష్ నాయకులతో దేవాదాయ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పూజారులు



కలిసి మేడారంలో జరుగుతున్న అభివృద్ధి మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.మొదట ఆయన ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం అమ్మవారు గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించారు.అనంతరం గద్దెల పరిసరాలలో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతర సమయం సమీపిస్తున్నందున 90 రోజులలో నే రాతి కట్టడాలతో పనులు పూర్తి చేస్తామన్నారు. మాహ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత కల్పిస్తూ సునాయాసంగా అమ్మవార్ల గద్దెలను దర్శించుకుని వెళ్లే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.జంపన్న వాగు కు ఇరువైపులా పదివేల మంది ఉండే విధంగా వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. దైవ కార్యక్రమానికి నిధులు ఎక్కువ అయినా సకాలంలో పూర్తి చేస్తామన్నారు.మరో నాలుగు ఐదు రోజులలో వస్తానని తెలిపారు.మంత్రులు సీతక్క, సురేఖ,స్థానిక ఎస్పీ,కలెక్టర్ అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పనులపై పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ఎలాంటి లోటు పాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.









## సీతక్క చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక బి.ఆర్.ఎస్. అసత్య ప్రచారం : గుంటోజు పావని

ములుగు టౌన్, అక్టోబర్13,తెలంగాణ జ్యోతి : మేడారం జాతర అభివృద్ధిపై బి.ఆర్.ఎస్. పార్టీ చేస్తున్న విమర్శలు సరైనవి కావని, మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని విమర్శించారు. ములుగు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మహిళా కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మాట్లాడిన ఆమె మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లుల జాతరను ప్రపంచానికి పరిచయం చేయడానికి మంత్రి సీతక్క 150 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టుల కోసం కాకుండా అభివృద్ధి కోసం పనిచేస్తుందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోనే వేల కోట్ల అవినీతి చేసిన బి.ఆర్.ఎస్. పార్టీకి నైతిక హక్కు లేదని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే, భద్రాచలం రాములవారికి ముత్యాల తలంబ్రాలు, ఇంద్రకీలాద్రి అమ్మవారికి ముక్కుపుడక సమర్పించిన కేసీఆర్ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు రాకపోవడం ఆదివాసీలను అవమానించడమేనని పావని మండిపడ్డారు. సీతక్క భక్తుల సౌకర్యార్థం, ఆదివాసీ ఆత్మగౌరవం కోసం జాతర ఏర్పాట్లు సమగ్రంగా చేస్తుండగా, రాజకీయ ప్రయోజనాల కోసం బి.ఆర్.ఎస్. నాయకులు విమర్శలు చేయడం దారుణమన్నారు. ఇకనైనా వారు అసత్య ప్రచారాలు నిలిపి, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలకు ఎంఎస్ పి యంత్రాల పంపిణీ

### మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య):వానాకాలం మార్కెట్ సీజన్ 2025-26 కు గానుస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకేపీ,పీఏ సీఎస్ కొనుగోలు కేంద్రాలకు ఎంఎస్ పి యంత్రాలను పంపిణీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేమ చూసే యంత్రాలతోపాటు,ప్యాడి మిషిన్లు,తూకం వేసే కాంటాలు,టార్పాలిన్ లు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే పత్తి అమ్ముమునే రైతు సోదరులకు స్లాట్ బుకింగ్ చేసుకోవడం కొరకు కిసాన్ ఆప్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగేలీగల్ మెట్రాలీజీ అధికారి,కొనుగోలు కేంద్రాల వారి సమక్షంలో 20 కేజీల బాటు వేసి వేయింగ్ స్కేల్ ను పరీక్షించి సెంటర్ వారికి ఇవ్వడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెల్పూర్ లో ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ జన్మదిన వేడుకలు



గణపురం రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ తొలి శాసనసభాపతి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధన చారి జన్మదిన వేడుకలను చెల్పూర్ బస్టాండ్ ఆవరణలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో పలువురు నాయకులు హజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు కొల రవీందర్ గౌడ్. అల్లూరి శ్రీనివాస్. బోయినపల్లి హన్మంత్ రావు. దాసరి సంపత్. మేకల రజిత పడిదేల రాజేశ్వర్ రావు. పొనంగటీ సదయ్య. ఈర్ల రాజు.పిన్నిౌటి శ్రీనివాస్ రావు. గౌడ శ్రీనివాస్. దొగ్గేల సుధాకర్. మెరుగు శ్రీకాంత్. నారాయణ. కొల మోహన్ ప్రమీల. దుంప నర్సయ్య.బొప్పనపల్లి రాజయ్య.దొడ్డే బాబు. ధర్మేందర్. కార్యకర్తలు సిరికొండ అభిమానులు పాల్గొన్నారు.

# బీసీ సాధనలో కాంగ్రెస్ విఫలమైంది

### బిజెపి మండల అధ్యక్షులుచందురాజు

నెల్లికుదురు అక్టోబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) బీసీ సాధనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని భారతీయజనతాపార్టీ మండలఅధ్యక్షులు చందు రాజు యాదవ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూఇన్ని రోజులుగా భారతీయ జనతాపార్టీని బదనాంచేస్తూవీలైనన్ని సార్లు అణగతొక్కే ప్రయత్నంచేశారని,కోర్టు తీర్పుతో బిసికులగణనలో లోపాలుస్పష్టంగా కనబడు తున్నాయని అన్నారు.తమిళనాడులోకులగాణన జయలలితతో సాధ్యమైనప్పుడు, రేవంత్ రెడ్డి కి ఎందుకు సాధ్యం కాదనివిమర్శించారు.అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతమిళనాడుతో పాటుతెలంగాణ ను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చితేఅయిపోయేదని, ఎటువంటి సమస్య వచ్చేది కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతసేపటికి బీజేపీపై విషం చిమ్ముతూనే ఉంటుందని,రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేకకులగణన చేయలేకపోయారని అన్నారు.బిజెపి అడిగే ఏ ప్రశ్నకు కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పలేరని అన్నారు.

# మృతుల కుటుంబాలకు గండ్ర పరామర్శ



గణపురం,రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య:గణపురం మండలంలోని, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి శారద దేవి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సోమవారం పాల్గొన్నారు ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు అదే విధంగా ధర్మారావు పేట పూజారి మల్లయ్య గౌడ్ కొండాపూర్ మామిడి





రాజయ్య సీతారాంపురంఈర్ల రాజమ్మ అప్పయ్యపల్లి గ్రామ ఉప సర్పంచ్ పల్లెబోయిన సదయ్య మాతృమూర్తి పల్లెబోయిన కొమురమ్మ లో కుటుంబాలను పరామర్శించారు.వారి వెంట మండల ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యానర్ ప్రజెంటేషన్ లో వాసవి వనిత క్లబ్ కు మొదటి బహుమతి




స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య): వాసవి వనిత ఇంటర్నేషనల్ రీజియన్ జోన్ వారి ఆధ్వర్యంలో వరంగల్ లోని ఓ రిసార్ట్ లో ఆదివారం నిర్వహించిన బ్యానర్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ కు చెందిన వాసవి వనిత ప్లాటినం క్లబ్ వారుపాల్గొని వివిధ కార్యక్రమాలు చేయడం జరిగింది.ఇందులో బెస్ట్ ప్రెసిడెంట్ మొదటి బహుమతి బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ ట్రెజరర్ డ్రెస్ కోడ్ లో పాల్గొన్న కార్యవర్గ సభ్యులకు బెస్ట్ బహుమతి బ్యానర్ ప్రజెంటేషన్ సందర్భంగా మొదటి బహుమతి రావడం జరిగింది.అదేవిధంగా వివిధ కార్యక్రమాల సందర్భంగా మొత్తం 9 బహుమతులు ఘనపూర్ క్లబ్ కు లభించాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఎస్ టి లనుకార్యవర్గ సభ్యులను కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక అవార్డు పొందాలని తెలిపారు. మొదటి బహుమతి పొందిన వారికిప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గవాయి పై దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి శిక్షించాలి

## జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: దళితుడైన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి శిక్షించాలని ఎమ్మార్పీఎస్ ఎమ్ఎస్పి జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.2025 అక్టోబర్ 7, న భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ పై లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడి చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ₹ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించగాఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాం బాబు మాదిగ హాజరై మాట్లాడుతూచీఫ్ జస్టిస్ గవాయి పై దాడి అనాగరికమైందని. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగా అభివర్ణించారు. ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి పై తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమ అనంతరం డిప్యూటీ కలెక్టర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు దోర్నాల భరత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మెరపట్టి అశోక్ మాదిగ మంద కిరణ్ మాదిగ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మామిడి రవి మాదిగ భూపాలపల్లి ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల వైకుంఠం మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొలుగూరి రవీందర్ మాదిగ ఒంటరి రాజేష్ మాదిగ బోడికల శ్రీకాంత్ మాదిగ భూపాలపల్లి మహాదేవపూర్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ రేగొండ మండల నాయకులు చావటి సంతోష్ మాదిగ మహ ముత్తారం మండల అధ్యక్షులు ఎంఎస్పి పుల్యాల రాజయ్య మాదిగ పంగ చందు మాదిగ భూపాలపల్లి టౌన్ నాయకులు దోర్నాల నరేష్ దోర్నాల స్వామి నోముల రాజ పోషాలు నోముల రాజు సమ్మయ్య చిరపాక సుమన్ మంగలి రవి ఎర్ర వంశి మాదిగ సాంబయ్య అంకుష్ ప్రభాకర్ బోడికల సమ్మయ్య కన్నూరి రాజేందర్ నిరపటి సిద్దు మాదిగ నిరపటి దీక్షిత్ మాదిగ సదరపు రాజు మాదిగ పాల్గొన్నారు.







## ముగ్గురు పిల్లల నిబంధన జీవోను ఎత్తివేయాలి ఎమ్మెల్యేకు వినతి



చిట్యాల, అక్టోబర్ 13 మేజర్ న్యూస్: స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన జీవోను ప్రభుత్వం ఎత్తివేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావుకు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిరిపురపు కుమారస్వామి, అజ్మీర నందునాయక్, మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న పలువురు ఆశావహులకు ముగ్గురు పిల్లల నిబంధన పెద్ద అడ్డంకిగా మారిందని తెలిపారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ఈ నిబంధనను తొలగించినా, తెలంగాణలో మాత్రం దీనిని యథాతథంగా కొనసాగిస్తున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు పోటీకి అనర్హులు కావడంతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు.

ఈ నెల 16న మంత్రి వర్గ సమావేశంలో మాట్లాడి గతంలో ఇచ్చిన జీవోను రద్దు చేసి ముగ్గురు సంతానం కలవారు అర్హులుగా పొందపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కచ్చు శ్రీనివాస్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, దబ్బేట రవి తదితరులు ఉన్నారు.

## నగరంపల్లిలో ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



గణపురం రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య :మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ,శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు.గణపురం మండలం నగరంపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా,స్పీకర్ గా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని,రానున్న రోజుల్లో మళ్ళీ భూపాలపల్లి ఎమ్మెల్యేగా సిరికొండ మధుసూదనా చారిని గెలిపించుకుంటామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీపల్లి రమణాచారి, కోడారి ధనుంజయ, జలిగపు రవి, తోట్ల రాజ గొల్ల,,భుక్య రాజుకుమార్,అరకొండ భద్రయ్య కంపెల్లి తిరుపతి, దొమ్మటి భద్రయ్య, ఈ ర్ల సిద్ధు ... తదితరులు పాల్గొన్నారు.

# సూర్యదేవర ఆరవ సాయికి సౌత్ ఇండియా క్రాంతి పురస్కార్ అవార్డు



## అభినందించిన ఫ్రోబెల్ పాఠశాల యాజమాన్యం

గణపురం రూరల్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థి సూర్యదేవర ఆరవ సాయికి మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డు లభించింది.గణపురం మండల కేంద్రానికి చెందిన సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల కుమారుడు సూర్యదేవర ఆరవ సాయి ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో యూకేజీ చదువుతున్నాడు తనకు చిన్నతనం నుండే శ్లోకాలు పద్యాలు హనుమాన్ చాలీసా గణపతి తాళం గరుడ గమన వంటి మొదలగు పద్యాలు శ్లోకాలు ధారలంగా వల్లే వేసి అవలీలగా అద్భుతంగా చదవగలడు ఇతనికి చిన్నతనం నుండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రోత్సాహం శ్రద్ధతో భక్తి భావం క్రమశిక్షణ అలవర్చే విధంగా ప్రోత్సహిస్తున్నారు. అవార్డు పొందిన సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ శాలువాతో సత్కరించి మేమెంటో అందజేశారు. జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి పిల్లలు అరుదుగా ఉంటారని వారిని ప్రోత్సహించడం ద్వారా ఇంకా స్టేట్ సెంట్రల్ లెవెల్ లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పబ్బ శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ సిరికొండ జన్మదిన వేడుకలు



చిట్యాల, అక్టోబర్ 13 మేజర్ న్యూస్: మాజీ శాసనసభాధిపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధు సూదనా చారి జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఆయన అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి బాణా సంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా చేసి నియోజకవర్గాన్ని అనేక అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేశారు. జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించి నిరుపేదలకు మెరుగైన వైద్యాన్ని అందించారు. భూపాల్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి తనదైన ముద్ర వేసుకున్న ఘనత మధుసూదనా చారికి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు కానుగుల కొంరయ్య, కన్నెబోయిన అశోక్, ఇజ్జిగిరి ఆనందం, మూసాపురి రవీందర్, తీగల బాలకృష్ణ, మోత్కూరి సంతోష్, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, కోడెల రాజమల్లు, ముస్సాపురి రవి, సంగ రాజేందర్, కోడెల నంది, మేడిపల్లి విష్ణువర్ధన్ రావు, గోలకొండ చక్రపాణి, కొత్త శ్రీనివాస్, పోతనవేని బిక్షపతి, రావుల శ్రీనివాస్, బొట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్13,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం పాముసూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సోమవారం గ్రామానికి వెళ్లి సంపత్ రెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, వైద్య పరమైన సూచనలు చేస్తూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఒగ్గు రాజు, డాక్టర్ మాదిరెడ్డి కరుణాకర్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపురం మండల కేంద్రంలో ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



గణపురం అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ తొలి శాసనసభా పతిమాజీ స్పీకర్ ఎమ్మెల్సీ,శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం గణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా,స్పీకర్ గా భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని వారన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం రవి, కసిరెడ్డి వెంకన్న, గంజి జ జన్నయ్య పాసికంటి రామకృష్ణ, వెంపటి అశోక్ వేల్పుల చిన్న రాజన్న పసుల రవి హఫీజ్ , ఆకుల తిరుపతి ఇమ్రాన్ తాళ్ల పెల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి దరఖాస్తులకు ఆహ్వానం



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 13 (మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ సూచించారు. పిసిసి కమిటీ సూచన మేరకు జిల్లా పార్టీ నూతన అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని ఎందుకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దానితోపాటు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం విజయవంతం చేయాలని పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష్య పదవి కోసం దరఖాస్తు చేసుకునే వారు హాజరు కావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్లు పాల్గొంటున్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరవుతున్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, చైర్మన్లు, ముఖ్య నాయకులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం



## - వైద్యాధికారి డాక్టర్ కవిత

దంతాలపల్లి,అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): పొగాకు రహిత సమాజాన్ని నిర్మించి,ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక,సిపిఆర్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిగరెట్లు,ఇతర పొగాకు సంబంధిత ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభాల గురించి,అలాగే గుండె నొప్పి వచ్చినప్పుడు చేయవలసిన సిపిఆర్ గురించి విద్యార్థులకు, ప్రజలకు వివరించారు. విద్యార్థులు, ప్రజలు మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని,పొగాకు అంటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మహికా రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- మనవరాలు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ
- అంగన్వాడీ టీచర్లకు కుర్చీలు బహుకరించిన రావుల రవిచందర్ రెడ్డి, విజితా రెడ్డి దంపతులు



కేసముద్రం,అక్టోబర్ 13: లయన్స్ క్లబ్ సీనియర్ ఫాస్ట్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి,విజితా రెడ్డి దంపతులు వారి మనవరాలు పుట్టినరోజు సందర్భంగా సోమవారం తాళ్లపూస పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలతో కలిసి బర్త్ డే కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తమ మనవరాలు మహికా రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని రావుల రవిచందర్ రెడ్డి,విజితా రెడ్డి దంపతులు పాఠశాల లోని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అదేవిధంగా అంగన్ వాడీ టీచర్లకు కుర్చీలు బహుకరించారు. కాగా మహికా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి అంగన్ వాడీ టీచర్లకు కుర్చీలు బహుకరించడం పట్ల లయన్స్ క్లబ్ సీనియర్ ఫాస్ట్ జోన్ చైర్మన్ రావుల రవిచందర్ రెడ్డి,విజితా రెడ్డి దంపతులకు గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జోన్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, సీనియర్ లయన్స్ రంగారెడ్డి, సీనియర్ లయన్ రావుల రవిచందర్ రెడ్డి, ట్రెజరర్ కొండపల్లి కరుణాకర్ రెడ్డి, నల్లపూస పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రావుల విజితా రెడ్డి, రంజిత్ రెడ్డి, అజిత్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గొర్రె వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా పోషణ మాసోత్సవం



కేసముద్రం,అక్టోబర్ 13: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహిస్తున్న పోషణ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో భాగంగా కేసముద్రం మండలం, కల్వల సెక్టార్ లోని ధర్మారం తండా, ధర్మారం తండాలోని వెంక్య తండా అంగన్ వాడీ కేంద్రాలు సంయుక్తం గా సోమవారం ధర్మారం తండా గ్రామ పంచాయితీ లో పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, గుడ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరలతో ప్రదర్శన ఏర్పాటు చేసి పౌష్టికాహారం పై తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా చిన్నపిల్లలకు ఎలాంటి జంక్ ఫుడ్ ఇవ్వవద్దని, నూనె పదార్థాలు,చక్కెర,చిప్స్ వంటి వాటికి దూరంగా ఉంచాలని సూచించారు. గర్భిణీగా ఉన్నప్పుడు సరియైన పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంత మైన శిశువు జన్మిస్తుందని తెలిపారు.తల్లులు,గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కున్సోత్ లలిత, బానోత్ పద్మ, అన్నారం అంగన్ వాడీ టీచర్ చేపూరి భారతి, ఆయా బానోత్ అరుణ తో పాటు పలువురు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

- మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి
- వర్షానికి తడిసిన మొక్కజొన్నలను పరిశీలించిన మార్కెట్ చైర్మన్



కేసముద్రం అక్టోబర్ 13: కేసముద్రం మండలలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఆరబోసిన మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి సోమవారం ఉదయం తడిసిన మొక్కజొన్నలను పరిశీలించి రైతులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందని అభయమిచ్చారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి వెంట మార్కెట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# సుశ్రీత్ దరహాస్ మరణం బాధాకరం

- సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్
- లైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనును పరామర్శించిన సమ్మయ్య గౌడ్



కేసముద్రం,అక్టోబర్ 13: కేసముద్రం మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన లైన్ ఇన్స్ పెక్టర్ మేడి శ్రీను,కవిత ల కుమారుడు సుశ్రీత్ దరహాస్ అకాల మరణం బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. సుశ్రీత్ దరహాస్ ఇటీవల అకాల మృతిచెందగా విషయం తెలుసుకున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ సోమవారం మృతుని తండ్రి శ్రీనుతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ, కాలనీవాసులు అందే గురువయ్య,మేడి సుధాకర్,సారంపల్లి పెద్ద వెంకట్ రెడ్డి,భానోత్ కిషన్ నాయక్,శీలం నవీన్, యూత్ కమిటీ సభ్యులు అందే అనిల్, అందే సునీల్,మట్టే రాఘవ, మేడి నవీన్, మేడి మోహన్,మట్టే ఉదయ్, అందే చింటూ, అందే నవీన్,దడిపల్లి యాకూబు,కంటిపూడి కవిత,గడి పెల్లి ఉమా, అందే లక్ష్మి,మట్టే పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి



మరిపెడ,అక్టోబర్ 13,మేజర్ న్యూస్(సూర్య): వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రవి తెలిపారు.సోమవారం మరిపెడ ఆరోగ్య కేంద్రం పరిధిలో అబ్బాయిపాలెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలనా పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు అదేవిధంగా దోమల నిర్మూలన మరియు సీజనల్ వ్యాధుల పై తగిన సూచనలు సలహాలను సూచించారు.పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత,మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ కుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.మురుగు కాలువల్లో మురుగునీరు ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయ్యాలన్నారు దోమల వల్ల మలేరియా,చికెన్ గునియా,డెంగ్యూ, పైలేరియా,వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం సర్వే నిర్వహించి ఆంటీ లార్వెల్ నీటి తొట్లల్లో,టైర్లు, కూలర్లు,ప్లాస్టిక్ కంటెయినర్లు నీరు నిల్వ లేకుండా చేయాలన్నారు.ప్రతి ఒక్కరు కూడా సీజనల్ రోగాలపై అప్రమత్తంగా ఉండి,రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.అదేవిధంగా బిపి,షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల పరీక్షించి ఆన్లైన్ చేసి మందులు పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమం సూపెర్వైసోర్ మాధవి, తరణి, విజయ, ఆశ జ్యోతి పాల్గొన్నారు.

# జవాన్ సుధాకర్ సేవలు అభినందనీయం



### - రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కి ఘన సన్మానం

మహబూబాబాద్ అక్టోబర్ 13,మేజర్ న్యూస్ (సూర్య): దేశ సేవకు కృషిచేసిన పాఠశాల పూర్వ విద్యార్థి జవాన్ సుధాకర్ సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు గిరిజ అన్నారు దేశ సైనిక దళంలో 24 సంవత్సరాలు సేవలు అందించి పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ పాఠశాల పూర్వ విద్యార్థి కొలిశెట్టి సుధాకర్ ని కంబాలపల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోఘనంగా సన్మానించారు. దేశ రక్షణ కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి సేవలందించి సన్మానించడం ఉపాధ్యాయ బృందానికి గొప్ప అవకాశం అని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన ఆర్మీ జవాన్ కొలిశెట్టి సుధాకర్ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరి రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన సైనిక దళంలో పనిచేయడం చాలా గర్వకారణం అని అన్నారు అంతే కాకుండా దేశ రక్షణ కోసం పని చేయడం చాలా సంతోషాన్ని, ఆనందాన్ని మరియు గౌరవాన్ని ఇచ్చిందని దేశ రక్షణ కోసం పనిచేయుటకు భావిభారత పౌరులు, యువకులు కూడా ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా కంబాలపల్లి కథలు చిత్ర డైరెక్టర్ కంబాలపల్లి గ్రామ నివాసి గుర్రాల ఉదయ్ ని పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రామసహాయం శ్రీధర్ రెడ్డి, కాసం శ్రీనివాసరావు, తిరుపతి, శిబారాణి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, వీరభద్రం, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, యుగేందర్ సజ్జనం వెంకటేశ్వర్లు, కవిత, కొలిశెట్టి సుధాకర్ సోదరుడు కొలిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ మోసపురిత విధానాల వలన బీసీలకు తీవ్ర అన్యాయం

### - సమగ్ర బిసి కులగణన ఆధారాలతో సుప్రీంకోర్టులో జీవో అమలు బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
### - జనగామ బీజేపీ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్

పాలకుర్తి అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్లో కాంగ్రెస్ మేనిఫెస్టో లో కామారెడ్డి సభలో బీసీ లకు 42 శాతం డిక్లరేషన్ ప్రకటించి, 2 సంవత్సరాల కాలంగా కలపయన చేస్తున్నా సందర్భాన్ని భారతీయ జనతా పార్టీ ఖండిస్తు దాని ఆ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో అనేక ధర్నా కార్యక్రమాలకు చేసి కాంగ్రెస్ విధానాలను ఎండగడితే,బిసి లకు 42 శాతం అమలు చేస్తూ జీవో,9 ద్వారా ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం జరిగింది. ఆర్థిక, ఉద్యోగ,విద్య రంగాల్లో వెనకబడ్డ బీసీలకు రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి వ్యతిరేకులకు అవకాశం కల్పిస్తూ కోర్టు ద్వారా అడ్డుకోవడం జరుగుతుందని ఇలా చట్టబద్ధతలేని జీవోలు విడుదల చేసి బీసీలను మభ్యపెట్టి ఎలక్షన్లో ఓట్లు పొందలని కుట్ర పురితమైన ఆలోచనతో మోస పూరిత విధానాలు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది,ఇప్పటికైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించలని ఆయన అన్నారు.సమగ్ర బీసీ కులగణన సర్వే ఆధారాలతో సుప్రీం కోర్ట్ లో నిరూపించి జనాభా దమాషా ప్రకారం గా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై విజ్ఞత చాటుకోవాలని అన్నారు, లేకుంటే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వనికి బీసీ సామాజిక వర్గాలు తగిన బుద్ధి చెప్తారని సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.



# వివోఏలకు అమలుపరుస్తామన్న హామీలను వెంటనే అమలు చేయాలి


### - వివోఏల మండలఅధ్యక్షులు హనుమంతు



నెల్లికుదురు అక్టోబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) వివోఏలకు ప్రభుత్వం అమలుపరుస్తామన్న హామీలను వెంటనేఅమలుచేయాలని వివోఏ మండల అధ్యక్షులు గుగులోతు హనుమంతుఅన్నారు.సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలోతెలంగాణ ఐకెపి వివో ఏ ల ఉద్యోగుల సంఘంమండల అధ్యక్షులు హనుమంతు అధ్యక్షతన మధ్యాహ్న భోజన సమయంలోమండల సిఐటియుకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలోజిల్లా ఉపాధ్యక్షులు వెలిశాల సుధాకర్ తో కలిసి హనుమంతు మాట్లాడుతూఐకెపి వివోఏ లకుప్రభుత్వం ఇస్తామన్న 26 వేల రూపాయల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని,గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు అందరికీ ఇవ్వాలని,పనిభారం తగ్గించి ఇన్సూరెన్స్ కల్పించాలని,వివో ఏలకు సిసి ప్రమోషన్లు కల్పించాలని అన్నారు.గత ప్రభుత్వం బీఆర్ఎస్ ఉన్నప్పుడు 46 రోజుల సమ్మె చేయడం జరిగిందని,అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న సీతక్కమేము అధికారంలోకి వచ్చిన వెంటనే 26 వేల వేతనాన్ని ఇస్తామని,పిఎఎల్ చేస్తామనిమాటిచ్చారని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో 20వేల వేతనాన్ని ఇస్తామనిపత్రికప్రకటనఇచ్చారనిగుర్తుచేశారు.వివోఏ లా ప్రతి డిమాండ్ ను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోసిఐటియు మండల కార్యదర్శిపెరుమాండ్ల బాబు గౌడ్, కోశాధికారిఇంద్ర,మంజుల,అశోక్,రమేష్,సుజాత,స్వప్న,ఉష,సరిత,గద్దల అశోక్,రాపాక రమేష్,బాలాజీ, శ్రీను పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ స్టడీ మెటీరియల్స్ ఉచిత పంపిణీ

### మిషన్ విద్య విజ్ఞాన్ సేవలో భాగంగా పేద విద్యార్థులకు చేయూత



కేసముద్రం,అక్టోబర్ 13: మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమంలో భాగంగా నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎమ్ ఎమ్ఎస్ స్కాలర్షిప్ పరీక్షా స్టడీ మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రాజు మాట్లాడు తూ..ప్రతి సంవత్సరం మా విద్యార్థుల శ్రేయస్సు కోసం ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ పలు కార్యక్రమాలు,పుస్తకాల పంపిణీ, మొక్కల నాటడం వంటి కార్యక్రమా లు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, శాస్త్రవేత్త మోహన్ మార్గదర్శకత్వంలో సంస్థ 2010 సంవత్సరం నుండి గ్రామీణ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు అందిస్తూ, వారి కలలను నిజం చేసేందుకు కృషి చేస్తోందని, విద్యార్థులు ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ గైడెన్స్ కోసం వాట్సాప్ నంబర్ 78927 82387 ద్వారా సంప్రదించ వచ్చునని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్,బి.విజయ్ చందర్, జి.కృష్ణవేణి,జి. కుమారస్వామి,బి.మధన్ మోహన్, ఆర్.యాదగిరి, కె. శ్రీనివాస్, ఎల్. బద్రిసింగ్, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షంతో ఆగమాగం

# రైతన్నలకు తీవ్ర నష్టం

- రైతు కష్టం నీటి పాలు
- చేతికొచ్చిన పంట నష్టపోవడంతో ఆందోళనలో రైతన్నలు
- నష్ట పరిహారం పైనే ఆశలు
- పంట నష్టపరిహారం అందించాలని కోరుతున్న రైతులు



దంతాలపల్లి,అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): ఆరుగాలం కష్టపడి పండిస్తున్న రైతన్నలకు నష్టాలు, కన్నీళ్లే మిగులుతున్నాయి.



దంతాలపల్లి మండలంలో ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు మొక్కజొన్న,పత్తి రైతులు ఆగమాగం అవుతున్నారు .అధిక వర్షాలకు పత్తి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. ముఖ్యంగా పత్తి పంటకు వెరుకుళ్ల తెగులు ఆశించి పూత కాయ దశలో ఉన్న పత్తి పంట దెబ్బతింది, భూమిలో తేమశాతం ఎక్కువై పూత పూయడం లేదు,పిందెలు కాయలు రాలిపోతున్నాయి,పురుగు ఉధృతి అధికమవుతుంది.మందులు పిచికారి చేసిన కొద్దిసేపటికే మళ్లీ వర్షాలు కురుస్తుండడంతో మార్పు రావడం లేదు. తెగుళ్ళు అంతకంతకు విస్తరిస్తున్నాయి.దిగుబడి కూడా గణనీయంగా పడిపోయే అవకాశం ఉంది. మొక్కజొన్న పంట తడిసిపోయింది.పలు గ్రామాల్లో ఆరబెట్టిన మొక్కజొన్నను కాపాడుకునేందుకు కొంత మంది రైతులు కవర్లను కప్పిన కింది నుంచి వర్షం నీరు చేరడంతో తడిసిపోయింది, మొన్నటి వరకు కోతుల బెడదతో కాపుల కాచి పంటను కాపాడుకున్నామని చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురవడంతో ఆరబెట్టిన మొక్క జొన్న తడిసిపోవడంతో పెట్టిన పెట్టుబడి రాక చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వ పరంగా సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు.





## తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేయలేదు

### - గ్రామ పార్టీ అధ్యక్షుడు మంచ

కొడకండ్ల,అక్టోబర్13 మేజర్ న్యూస్ (సూర్య) ఆదివారం రోజు కాడగుట్ట తండా గ్రామము నుండి దారావత్. బీమా (దుబ్బతండా) నుండి 10కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం సిగ్గు చేటు.కానీ ఒక వ్యక్తినీ మీపార్టీ లో చేర్చుకొని మండలం లోని గ్రామాలలో ఉనికి కోల్పోతుంది అని ఎదో ఒకటి సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించడం.కానీ ఆదివారం రోజు మీ పార్టీ లో చేరిన వ్యక్తికి బిఆర్ ఎస్ పార్టీకి సంబంధం లేదు. అసలు సభ్యత్వం లేదు. మీ పార్టీలో చేర్పించుకన్న వ్యక్తి కొడకండ్ల మండల మహిళా సమాఖ్యలో వివోఏ గా హక్యాతండా, జీబి తండా గ్రామాలకు పని చేస్తున్నాడు.. ఇలాంటి తప్పుడు సమాచారం తో ప్రజలను మభ్యపెట్టుచ్చున్న మిమిమ్ములను రాబోయే గ్రామ పంచాయితీ. ఎంపీటీసీ ఎన్నికలలో తగిన బుద్ది చెప్పడం తథ్యం.అని అంటూనారు ఈకార్యక్రమము లో.గ్రామ పార్టీ అధ్యక్షులు. మాలోత్. మంచనాయక్,ప్రధాన కార్యదర్శి దారావత్ శ్రీను, మాజీ సర్పంచ్. రమాదేవి మోహన్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భూక్యా మంగ్య నాయక్. సీనియర్ నాయకులు. దారవాత్. సూర్య. దంజి లాల్. భూక్యా యాకు. యాకన్నా. శ్రీను. బానోత్. ఉపేందర్. భూక్యా సాయి కుమార్. సోషియల్ మీడియా ఇంచార్చ్. తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### - లక్ష్మీ నారాయణపురం గ్రామంలో విషాదం



పాలకుర్తి అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన మజ్జిగ అయిల మల్లు పెద్ద కుమారుడు మజ్జిగ రమేష్ (40) ఆదివారం రాత్రి హైదరాబాద్ లో ప్రమాదవశత్తు యాక్సిడెంట్ గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. రమేష్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.రమేష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమేష్ మృతితో లక్ష్మీ నారాయణ పురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మజ్జిగ అయిలమల్లు చిన్న కుమారుడు కూడా రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు.

## బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డిని పరామర్శించిన పలువురు ప్రముఖులు



కేసముద్రం, అక్టోబర్ 13 : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ కు చెందిన బారాస రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి వెంకట్ రెడ్డి తల్లి నర్సమ్మ మృతి చెందగా సోమవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డితో పాటు హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,ఏఐజీ మాజీ చైర్మెన్ సామ వెంకటరెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావులు వెంకట్ రెడ్డిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో వారితోపాటు మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,గోపాల్ రెడ్డి,సంకేపెల్లి శ్రీనివాస్ రెడ్డి,పోకల శ్రీనివాస్, ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రంకు సేవా ప్రతిభ అవార్డు




కేసముద్రం,అక్టోబర్ 13: లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ మొదటి త్రైమాసిక అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఆదివారం వరంగల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమ ములో లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం కు సేవా ప్రతిభ అవార్డు దక్కింది. ఈ అవార్డుని అధ్యక్షుడు మామిడి అశోక్ లయన్స్ క్లబ్ 320ఎఫ్ గవర్నర్ కె.చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ..క్లబ్ సభ్యులు ఇంకా సమాజనికి ఎక్కువ సేవ చేయాలని,గత 3 నెలల కాలంలో 320ఎఫ్ లో ఉన్న క్లబ్బులు అన్ని కలిపి 2 లక్షల ప్రజలకు సహయం చేసినట్లు తెలిపారు.ఉత్తమ సేవ చేసిన క్లబ్ లకి అవార్డులు ప్రధానం చేయగా లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం కు సర్వీస్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం చేశారు.ఈ సమావేశంలో పిడిజి లయన్ వెంకట్ రెడ్డి, లయన్ సుధాకర్ రెడ్డి, లయన్ హరికిషన్ రెడ్డి, రీజినల్ చైర్మన్ దామెర సరేష్ కుమార్,కేసముద్రం లయన్స్ క్లబ్ ముఖ్యులు యర్నం శ్రీరాములు ఊకంటి యాకూబ్ రెడ్డి , ఇతర లయన్ ప్రముఖులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలు నిరుపేదలకు వరం

## - అనారోగ్యంతో చనిపోయిన షేక్ మౌలాలి కుటుంబానికి ఆర్థిక సహాయం
## - చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్



ఆత్మకూరు అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): హౌజు బుజుర్గ్ గ్రామంలో చేయూత పురుషుల పొదుపు సంఘం సభ్యులుగా కొనసాగుతూ అనారోగ్యంతో అకాల మృతి చెంది. కుటుంబ యజమానిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి సంఘ పాలకవర్గం ఆధ్వర్యంలోఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నీల రవీందర్ మాట్లాడు తూ నిలువ నీడలేని పేదలు రెక్కాడితే తప్ప డొక్కాడని పరిస్థితుల్లో సరైన ఆహారం తినక అనారోగ్యం పాలై ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వారి కుటుంబాలు దిక్కులేని పరిస్థితుల్లో ఉంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పొదుపు సంఘాలు ఎర్పాటుచేసి ఆర్థికంగా బలోపేతం చేయుటకు సంఘాల ద్వారా కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకొనుట కొరకు ఉపయోగపడే విధంగా ఆలోచన చేసి సహాయ సహకారాలు అందించడం జరుగు తుందన్నారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన షేక్ మౌలాలి నామిని జైనబి గారికి రూ..20000=00 అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సయ్యద్ మౌలా, సంఘ పాలకవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, సయ్యద్ కరీం,బొడిగ రాంబాబు, నీలం కుమార్, సయ్యద్ మౌలా, సయ్యద్ యాకూబ్, శ్రీపతి శోభ, మంగళపల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలి

## - యాదవ హక్కుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఊడుగుల ఐలేష్ యాదవ్



దంతాలపల్లి అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) యాదవుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గాన్ని ప్రభుత్వం ఇకనైనా గుర్తించి యాదవులకు కావలసిన సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. యాదవులు సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో యాదవులు వార్డు మెంబర్ నుండి జడ్పిటిసి స్థానాల వరకు జనరల్ స్థానాల్లో కూడా పోటీ చేసి యాదవుల సత్తా చాటాలని పిలుపునిచ్చారు, రాజకీయాల్లో యాదవ యువకులు కూడా ఎదగాలని అన్నారు.

# పార్టీకి అంకితభావంతో పనిచేసే వారికే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వండి

## - మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా అంకితభావంతో బలోపేతం చేసే వారికే హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ లోని కాంగ్రెస్ భవన్ లో జరిగిన జిల్లా అధ్యక్ష ఎంపిక కోసం నిర్వహించిన సమావేశంలో ఎన్నికల పరిశీలకులు నవ జ్యోతి పట్నాయక్ ఆధ్వర్యంలో మండలాల వారి గా కాంగ్రెస్ నాయకులతో అధ్యక్ష ఎన్నిక కోసం అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి పార్టీని ఏకతాటిపైకి తీసుకొచ్చి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే నాయకత్వ లక్షణాలు ఉన్నవారికి హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని ఎన్నికల పరిశీలకులు నవ జ్యోతి పట్నాయక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బాసని చంద్రప్రకాష్,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,మారేపల్లి రవీందర్,చిట్టి రెడ్డి రాజిరెడ్డి,దుబాసి కృష్ణమూర్తి,వైనాల కుమారస్వామి,చిందం రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి,డిటి రెడ్డి, సాధు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## - అడ్డుకుంటే చర్యలు తప్పవు
## - తరిగొప్పుల మండల బీసీ నాయకులు

తరిగొప్పుల సెప్టెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కుట్రలు అడ్డుకునేందుకు కొంతమంది అగ్రకులాల నాయకులు ఇలా చేస్తున్నారని తరిగొప్పుల మండల బీసీ నాయకులు అన్నారు సోమవారం రోజున మండలంలో సమావేశాన్ని నిర్వహించారు అనంతరం వీటి కార్యక్రమాలు ఉద్దేశించి బీసీ నాయకులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఏర్పడితే అగ్రకులాల వారికి మీగులు పడడం లేదు అందుకే 42 శాతం బిల్లును అడ్డుకుంటున్నారని వారూ తెలిపారు తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణాల వారు రాష్ట్రాన్నీ ఏలుతున్నారని ఎక్కువ శాతం మెజారిటీ ఉన్న బీసీలను అనగాదొక్కుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేలాగా వారు సహకరించాలని తెలిపారు రాబోయే రోజుల్లో రిజర్వేషన్ ఏర్పడకుండా అడ్డుకుంటే మాత్రం వారికి తీవ్ర పరిణామాలు తప్పవని తరిగొప్పుల మండల బీసీ నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో. చిలువేరు లింగం తాళ్ల పెల్లి పోశయ్య బుస యాదగిరి అంకం రాజారాం సూరి వెంకట రాజయ్య సత్తయ్య నర్సింలు, శ్రీను, శ్రీధర్ కోబ్రాయ అంజయ్య రవి యాదయ్య వెంకటేశ్వర్లు రామానుజం వివిధ గ్రామాల బీసీ సంఘం నాయకులు కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పీఆర్టీయూ బచన్నపేట అధ్యక్షులుగా ఎన్నికైన మారేపల్లి నరేంద్రచారికి ఘన సన్మానం

## - బాలాజీ పరపతి సంఘం కుటుంబ సభ్యులు

దేవరుప్పుల అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలం



కామారెడ్డిగూడెం వాస్తవ్యులు బచ్చన్నపేట మండలంలోని ఎంపీపీఎస్ రామచంద్రపురం ప్రధానోపాధ్యాయులు మారేపల్లి నరేంద్ర చారి పీఆర్టీయూ టీఎస్ అసోసియేట్ బచ్చన్నపేట మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా సోమవారం మారేపల్లి నరేంద్ర చారిని బాలాజీ పరపతి సంఘం కుటుంబ సభ్యులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్టీయూ టీఎస్ బచ్చన్నపేట మండల సర్వసభ్య సమావేశంలో మండల శాఖ అసోసియేట్ అధ్యక్షుడిగా మారేపల్లి నరేంద్ర చారిని ఎంపిక చేసినందుకు జిల్లా శాఖ అధ్యక్షులు కొల్ల మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి ఇతర ప్రాథమిక సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసోసియేట్ అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు సన్మానించిన బాలాజీ కోర్ కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సన్మానం చేసిన వారిలో దేవరుప్పుల మండలం నుండి బుర్ర రమేష్ లలిత శివగారి కిరణ్ కుమార్ రజిని మరియాల రమేష్ మంజుల పాశికంటి యాదగిరి సుజాత బుక్క ప్రవీణ్ రుక్మిణి భోంపెల్లి సంతోష్ సుజాత అజ్మీర బీమా సరిత అజ్మీర ఈర్య సుహిత గుణవర్ధన్ పద్మ పొట్ట బత్తిని భాస్కర్ శైలజ పసునూరి సోమరాజు మంజుల దోసపాటి శ్రీనివాస్ శ్రీలక్ష్మి దంపతులు తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ నాయకులపై బిజెపి నేతల ఫిర్యాదు

- ఈటల కుటుంబ ప్రతిష్టను దిగజార్చేలా సోషల్ మీడియాలో పోస్టులు
- కమలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కొండం శ్రీనివాస్



కమలాపూర్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : గత మూడు రోజులుగా భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పై వాట్సాప్ గ్రూప్ లలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారి కుటుంబ ప్రతిష్టతను దిగజార్చేలా చేసిన ఎమ్మెల్యే కౌశికిరెడ్డి పిఏ భోగం అజయ్ బిఆర్ఎస్ నాయకులు మాట్ల రాజు కుమార్, జవ్వాజి కుమారస్వామి (సిరిసేడు), దాంసాని కుమార్ (ఇల్లంతకుంట) పొంగంటి సంపత్ (సింగిల్ విండో చైర్మన్ జమ్మికుంట) ఎడ్ల రాకేష్ (వీణవంక) తాళ్లపల్లి మహేష్ (వీణవంక) లపై బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండం శ్రీనివాస్ సోమవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం పదవులను, సంపదను త్యాగం చేసిన వ్యక్తిపై కారు కూతలు కూస్తున్న కారు పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యమ సమయంలో ఈటల రాజేందర్ లేకపోతే కార్ మైలేజ్ పెరిగేది కాదని గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయంగా విమర్శలు చేయడం సర్వసాధారణమైన అని కానీ వ్యక్తిగత జీవితం, కుటుంబ ప్రతిష్టను దిగజార్చేలా దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం లో ఉన్న బిఆర్ఎస్ లీడర్లు ఈటల బి ఫాం ఇస్తేనే గెలిచిన వారని తెలిపారు. ఈటల బొమ్మ పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో గెలిచిన వారు కూడా విమర్శలు చేయడం బాధగా ఉందని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఈటల కు తెలంగాణ రాష్ట్రం లో ఒక చరిత్ర ఉందని దాన్ని ఎవరో ఏదో చెరిపేయాలని చూస్తే చెరిగిపోయేది కాదని గమనించాలన్నారు. అలాంటి వ్యక్తి పై విమర్శలు చేసే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని చేయాలని హెచ్చరించారు. ఇదిలా ఉంటే అదే పార్టీకి చెందిన కొంత మంది సీనియర్ నాయకులు మాత్రం పార్టీలో తప్పిదాల మిద తప్పులు జరుగుతున్నాయని ఇక్కడ పార్టీ బ్రతికే పరిస్థితి లో లేదని మదనపడుతున్నట్లు చర్చ జరుగుతుంది. స్థానిక ఎన్నికలపై కమలాపూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడిన తీరు మండలంలో హాట్ టాపిక్ గా మారిందని తలలు పట్టుకుంటున్నారు. పార్టీ గుర్తు పై గెలిచిన వారు వేరొక పార్టీలోకి వెళ్తే వెయ్యి మందితో వారి ఇంటి పై దాడి చేస్తా అనడం పై ఓటర్లలో కూడా ఒక్కసారి గా ఆలోచనలు మొదలయ్యాయి అని బిఆర్ఎస్ కి ఓటు వేసి గెలిపించి మళ్ళీ తప్పు చేయొద్దని నలుగురు కూర్చున్న చోట మాట్లాడుకుంటున్నారని వాపోతున్నారు. స్థానిక ఎన్నికలు జరిగితే కానీ తెలీదు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన హాట్ కామెంట్స్ కి ఓటర్ల సమాధానం ఎలా ఉంటుంది అని

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) రైల్వే మిక్స్డ్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం కాజీపేట 2001 సంవత్సరంలో పదవ తరగతి బి సెక్షన్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్, వాట్సాప్ వివిధ గ్రూపులలో ఏకమై. వారు చదువుకున్న కాజీపేట రైల్వే మిక్స్డ్ ఉన్నత పాఠశాలలో కలుసుకొని అలనాటి పాత తరగతి గదులను, పాఠశాలలను కళావేదికను సందర్శించి తమ పాత మధుర స్మృతులను, అనుభవాలను, చిలిపిచేష్టలను, పొందిన ఆనందమును గుర్తుకు తెచ్చుకుని ఆనంద పరవశ్యంలో మునిగితేరారు. కాజీపేట లోని ఫాతిమానగర్ వైష్ణవి గ్రాండ్స్ లో సమావేశమై చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దేవులపల్లి చంద్రమౌళి, రవి ఉదయ్ కుమార్, కామేశ్వరరావు, మని లను ఆత్మీయతతో, వినమృతతో పాదాభివందనం చేసి శాలవల తో వారిని ఘనంగా సత్కరించి స్మారకణాలని బహుకరించారు. నాటి విద్యార్థులు తమ తమ పరిచయాలను దావించుకొని నాటి మధుర స్మృతులను, పొందిన అనుభవాలను, అనుభూతులను, వారు నేర్పించిన విద్యాభ్యాసాన్ని గురించి ఒకరొకరుగా వేదికని ఎక్కి ప్రసంగించారు అనంతరం ఆత్మీయ స్నేహితులంతా కలిసి ఉపాధ్యాయులతో విందు భోజనం ఆరగించారు. ఆ తర్వాత హాల్లో అనేక మాటలతో పాటలతో హాస్యపు చవాక్తులతో ఆనంద డోలికల్లో తేలి తెలియాడుతూ మంత్రముద్దులగుతూ పరవశించిపోయారు. నాటి గురు శిష్యుల అనుబంధము అలనాటి విద్యా వ్యవస్థను, ఈనాటి సమాజం మరచిపోయి రెండున్నర దశాబ్దాల తర్వాత కలిసి ఇలాంటి ఉత్సవం జరుపుకోవడం ప్రశంసనీయం. అనుసరించి ఆచరణీయం ఇది నవ్వుల నాస్టాలియా మరియు మన జీవితాలకు వేసిన పాఠశాల పట్ల కృతజ్ఞతతో నిండి ఉన్న మా గురువులు మార్గదర్శకులు మరియు రీ-యూనియన్ విజయవంతం కావడానికి కృషిచేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ స్నేహం అభ్యాసం ఐక్యత కు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అనేక రీ యూనియన్ లు ముందుకు జరగాలని ఆకాంక్షిస్తూ ఆనందించారు. ఈ కార్యక్రమం ఇంత ఆనందాన్ని నింపుకొని విజయవంతం కావడానికి సమన్వయకర్తగా గైక్వాడ్ నిర్వహించగా, ప్రొఫెసర్ డాక్టర్ గలాని వసంత వ్యాఖ్యానించారు. మొహమ్మద్ షాకిరుద్దీన్ నిర్వాహకులుగా వ్యవహరించారు. జయమాల, మనోజ్ లు కొన్ని రోజుల నుండి శ్రమించి అందరిని ఒక చోటికి చేర్చి ఈ కార్యక్రమాన్ని భుజాన వేసుకుని విజయవంతం చేసినందుకు పాల్గొన్న పూర్వ విద్యార్థులంతా అభినందించారు.



# మాలవ్య మిషన్ టీచర్ రెసిడెన్షియల్ స్వల్పకాలిక శిక్షణ





కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) (ఎం ఎం టి టి సి) మల్లవెయ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ సాంకేతిక విద్య సంస్థ వరంగల్ (ఎన్ ఐ టి డబ్ల్యూ) లో రూపకల్పన మరియు అభివృద్ధిపై ఒక వారం రెసిడెన్షియల్ స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రొ. ఎన్.వి. రమణరావు (డైరెక్టర్, ఎన్ఐటి రాయ్‌పూర్) మరియు విశిష్ట అతిథి ప్రొఫెసర్ ఇందిరా కోనేరు యలవర్తి ప్రసంగిస్తూ. ఈ కార్యక్రమం యు జి సి స్వయం ఎం ఓ ఓ సి ల మార్గదర్శకాలకు కట్టుబడి ఉండే మూడ్ల్-ఆధారిత ఎం ఓ ఓ సి లను రూపొందించడానికి విద్యావేత్తలను సిద్ధం చేస్తుంది. పాల్గొనేవారు మూడల్ లిమ్స్ లో మూక్ కోర్సులను ప్లాన్ చేయడం మరియు నిర్మించడంలో పాల్గొంటారు, ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ ( ఓ ఈ ఆర్)ను ఏకీకృతం చేయడం, ఇంటరాక్టివ్ హెచ్5పి కంటెంట్‌ను అభివృద్ధి చేయడం మరియు జనరేటివ్ ఏ ఐ సాధనాలను ఉపయోగించి కార్యకలాపాలు మరియు అంచనాలపై సహకరించడం. ఈ సటీపీ ని పూర్తి చేసిన తర్వాత, పాల్గొనేవారు. ఓపెన్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్-సుసంపన్నమైన పదార్థాలు, వివిధ మదింపు రకాలు (రూబ్రిక్స్, క్వశ్చన్ బ్యాంక్‌లు, క్విజ్‌లు వంటివి), ఇంటరాక్టివ్ ఎంగేజ్‌మెంట్ టూల్స్ (ఫోరమ్‌లు, పోల్స్, గ్లాసరీలు మరియు కోర్సుల కోసం సర్టిఫికేషన్ ఎంపికలు), నాణ్యతా ప్రమాణాల కోసం ఒక వారం మూక్ మాడ్యూల్‌ను రూపొందించే మరియు నిర్మించగల సామర్థ్యాన్ని పొందుతారు. డైరెక్టర్, ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఈ నైపుణ్యాలతో అధ్యాపకులను సన్నద్ధం చేయవలసిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. దేశం నలుమూలల నుండి దాదాపు 50 మంది పాల్గొనేవారు ఈ కోర్సు కోసం నమోదు చేసుకున్నారు. యూజీసీ టీచర్ ట్రైనింగ్ ఇనిషియేటివ్ కింద ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ మరియు డిజిటల్ బోధనలో ఈ ఈవెంట్ ఒక ముఖ్యమైన దశగా గుర్తించబడింది అన్నారు.

# శివాలయంలో డిప్యూటీ కలెక్టర్ రోహిత్ ప్రత్యేక పూజలు



ఆత్మకూరు అక్టోబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): హనుమకొండ జిల్లాలోనే ఎంతో ప్రశస్తి కలిగిన ఆలయం అని హనుమకొండ జిల్లా డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట శివాలయాన్ని సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి కళా సంపద విచ్ఛిన్నం కాకుండా ఆలయాన్ని పునఃనిర్మాణం చేశారని తెలిపారు .ఆయన వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మొహమ్మద్ ఫరూక్ ,అర్చకులు శ్రావణ్ శర్మ ,ఆలయ కమిటీ అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి, ఇజ్జగిరి శ్రీకాంత్, పాండవుల చంద్ర మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో నిండు గర్భిణీ ప్రసవం పై జిల్లా వైద్య, మండల ఆరోగ్య శాఖాధికారి వివరణ

- వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఏమాత్రం లేదని వివరణ
- లింగాలఘనపూర్ పీ హెచ్ సి వైద్యాధికారి డా, సలిమా అమీన్ రెహ్మాన్

లింగాలఘనపూర్ అక్టోబర్ 13 మేజర్ న్యూస్ సూర్య : జనగాం జిల్లాలోని లింగాలఘనపూర్ గ్రామానికి చెందిన ఏడ్నూరి కనకమహాలక్ష్మి భర్త ఉపేందర్ రావు,ఇంతకు ముందు ఆమెకు రెండు గర్భస్రావాల జరిగినవి. ఈ గర్భిణిని లింగాలఘనపూర్ సబ్ సెంటర్‌లో సంబంధిత మహిళా ఆరోగ్య సహాయకురాలు గర్భిణీగా నమోదు చేయడం జరిగింది. గతంలో రెండు గర్భస్రావాల చరిత్ర ఉండుట వలన, సురక్షిత ప్రసవం కోసం ఈమె మాతా శిశు కేంద్రం ఎం సి హెచ్ జనగామ కి వెళ్ళాలనే ఉద్దేశంతో ఉదయం ప్రసవ వేదనతో అక్కడికి వెళ్లారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి, ప్రసవం కోసం ఎం సి హెచ్ సెంటరులో చేర్చారు. అయితే అవసరమైన దుస్తులు మరియు ఇతర వస్తువులు ఇంటి వద్ద ఉండుట వలన వాటిని తెచ్చుకోవడానికి తిరిగి ఇంటికి వెళ్లారు. అదే రోజు మధ్యాహ్నం తీవ్ర ప్రసవ వేదన ప్రారంభమవడంతో ఆమె భర్త 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. లింగాలఘనపూర్ పి హెచ్ సి అంబులెన్స్ ఆ సమయంలో మరో రోగిని తరలించుటలో ఉండటంతో, దేవరుప్పుల అంబులెన్స్ వేరే కేసుకు హాజరైంది. అయితే అంబులెన్స్ రావడంలో ఆలస్యం అవుతుందని భావించి, వారు ఆటోలో జనగాం ఎం సి హెచ్ సెంటర్ వైపు బయలుదేరారు. నెల్లుట్ల రోడ్డుకు సమీపంలో ప్రసవ వేదన తీవ్రంగా పెరగడంతో,ఆశ వర్కర్ పరిస్థితిని గమనించి అక్కడే ప్రసవం నిర్వహించారు. అదే సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరి నాభినాళం కట్టడం కోర్డ్ క్లాంప్ చేసి తల్లి మరియు శిశువును మాతా శిశు కేంద్రం ఎం సి హెచ్ జనగాం కి తరలించారు. లింగాలఘనపూర్ పీ హెచ్ సి లో వైద్యాధికారి డా. సలీమా అమీన్ రెహ్మాని, స్టాఫ్ నర్స్ మరియు ఇతర సిబ్బంది హాజరయ్యారు. అయితే పై గర్భిణి పీ హెచ్ సి లింగాలఘనపూర్ కి రాకుండా నేరుగా జనగామ ఎం సి హెచ్ సెంటర్ కు వెళ్లినట్లు గమనించి. ఇందులో సిబ్బంది పొరపాటు ఏమి లేదు అనీ. ఒకవేళ సదరు మహిళా పీ హెచ్ సి లింగాలఘనపూర్ వచ్చినట్లయితే అక్కడే ప్రసవం జరిగివుండేది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖా అధికారులు,తెలుపడం జరిగింది.



# వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి

## - కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర ఏపీఎం రవి



బచ్చన్నపేట అక్టోబర్13 మేజర్ న్యూస్ ( సూర్య ) : బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట, నారాయణపురం, బసిరెడ్డిపల్లి, కొడువటూరు గ్రామాలలో ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్లను బచ్చన్నపేట,మండల ఏపిఎం రవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ఏ గ్రేడ్ వరి ధాన్యం, 2389, బి గ్రేడ్ వరి ధాన్యం, 2369, రూపాయలు, ఐకెపి సెంటర్లలోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారుల చేతిలో రైతులు మోసపోకూడదని, బచ్చన్నపేట మండలంలోని ఐకెపి సెంటర్లలో, ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లిస్తామని సన్న వరి ధాన్యానికి బోనస్ కూడా వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, సీసీ జిల్లా అధికారి ఎన్ ,సదానంద్, సిసి నరసింహులు, యాదగిరి, మండల సమైక్య అధ్యక్షులు స్వప్న, వివో ఏ గంగం వాని, కమల, ఇందిరా గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు గద్ద సుధారాణి, సీఏ మాధవి, కార్యదర్శి,గౌరై జయ, వివో ఏ కమిటీ మెంబర్ నవనీత, సంధ్య ,ఎల్లమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు కల్పన, సంధ్య, రజిత, పద్మ, చంద్రవ్వ, దామెర గీత, భూలక్ష్మి, సాయి లక్ష్మి, లావణ్య, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులను ప్రోత్సహించిన కెప్టెన్ జి జె రావు





కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట లోని ప్రభుత్వ బాలుర (పెద్దబడి) ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో చదివే ప్రథమ-ద్వితీయ ర్యాంకులు సాధిస్తున్న విద్యార్థులకు నగదు పురస్కారం మరియు సర్టిఫికెట్లు అందజేసిన కార్గిల్ యుద్ధ యోధుడు, మాజీ భారత ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ జే జి రావు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ నేను విద్యను అభ్యసించే సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు అందుకని విద్యను శ్రద్ధతో అభ్యసించే విద్యార్థులకు అండగా ఉండి వారి చదువులకు ఆటంకం రాకుండా ఉండడానికి ఇలాంటి చిన్నచిన్న ప్రోత్సాహాలు చేస్తున్నానని, ఈ ప్రోత్సాహాలు ద్వారా విద్యార్థులు ప్రేరణ చెంది ఉన్నత స్థాయికి ఎదగాలని, నా ఉద్యోగ విరమణ జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేయాలన్న ఉద్దేశంతో మంచిగా చదివే విద్యార్థులకు తనకు తోచిన చిన్న ప్రోత్సాహాన్ని ఇస్తున్నాను అని అన్నారు. దేశంలో రైతులు మరియు విద్యార్థుల ఆత్మహత్యలు నివారణకి నేను ఒక పుస్తకాన్ని రచించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా విడుదల చేయించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సతీమణి పుష్ప, పాఠశాల మాజీ విద్యార్థులు జయదేవ్, సుధాకర్, నగేష్, గుర్రపు సుధాకర్, స్కూల్ హెడ్మాస్టర్ ఫ్రాన్సిస్, రేవంత్, యువరాజ్ హాజరై నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులను అభినందించారు.

# కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని కలెక్టర్‌కి మెమోరాండం



జనగామ టౌన్ అక్టోబర్ 13 :జనగామ పట్టణంలో సోమవారం రోజున గ్రీవెన్స్ సెల్ లో నాగరత్న సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బిర్రు ఇస్తారి ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కి కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని మెమరాండం ఇవ్వడం జరిగింది. కేంద్రీయ విద్యాలయం పసరమడ్ల మండలం లో 5 ఎకరాల స్థలము కేటాయించినారు కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేసినారు జనగామ జిల్లా కు మాత్రం మంజూరు కాలేదు జనగాం జిల్లాలోని నిరుపేద విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అభివృద్ధి పదంలో దూసుకుపోతున్న జనగాం జిల్లా విద్యారంగంలో వెనుక పడే ఉంది విద్యాసంస్థలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర విద్యాలయం మంజూరు చేయాలని కలెక్టర్ ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించిన మనీ చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నా ఈ కార్యక్రమంలో బిర్రు మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధుసూదనాచారి జన్మదిన వేడుకలు



హనుమకొండ టౌన్, అక్టోబర్ 13, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం, హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ తొలి శాసన సభాపతి,శాసన మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలను సోమవారం హనుమకొండ టైలర్ స్ట్రీట్ లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు పానుగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, రాష్ట్ర బులియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జక్కోజు కొటేశ్వరా చారి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ లు మాట్లాడుతూ సిరికొండ మధుసూదనా చారి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి అభ్యుదయానికి కృషి చేయాలని, నిరంతరం ప్రజా సేవలో నిలవాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు వీణవంక సదానందం, కొత్త గట్టు బ్రహ్మం, శ్రీరామోజు సతీష్,ఆకోజు సురేందర్ రావు,సిద్దోజు వీరన్న,జక్కోజు సతీష్,ఆసం రవి చారి, మనోజ్, ఉదయ్,బొజ్జ రాము,సిద్దోజు రమేష్,మునిగంటి కిరణ్,బ్రహ్మం,సాంబరాజు అంకయ్య, వేల్పుల ధర్మరాజు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
- సన్న వడ్లపై 500 బోనస్‌ను దొడ్డురకం వడ్లకు సైతం అందించాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



బచ్చన్నపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలం కేంద్రంలో ఐకెపి సెంటర్ ను మరియు తమ్మడపల్లి గ్రామంలోని పిహెచ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ దళారుల నమ్మి రైతులు బయట అమ్ముకోకుండా ఐకెపి సెంటర్ లోనూ మరియు పిఎస్సి సెంటర్లోనే విక్రయించుకోవాలని రైతులకు సూచించారు మరియు సన్న రకం వడ్లపై 500 బోనస్ లేటుగా వస్తున్నాయని మరియు దొడ్డు రకం వడ్లపై 500 బోనస్ ఇవ్వాలని రైతులు అడుగుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వ వరి ధాన్యం కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని ,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని చెప్పారు. సన్న వడ్లకు 500 బోనస్ లేటుగా వస్తున్నాయని మరియు దొడ్డు రకం వడ్లకు సైతం బోనస్ అందించాలని రైతులు అడుగుతున్నారని వెంటనే దొడ్డు రకం వడ్లకు సైతం 500 రూపాయల బోనస్ను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఐకెపి సెంటర్ అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో. ,సిసి నరసింహులు, సి సి యాదగిరి, పీఏసీ సెంటర్ బాలస్వామి, మమత, శారద, యదలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతుల పాల్గొన్నారు.



## వందే భారత్ స్లీపర్ కోచ్ లను తయారు చేసే యోచనలో రైల్వే బోర్డు

కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలోని అయోధ్య పురం గ్రామంలో వెలసిన కోచ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో వందే భారత్ స్లీపర్ కోచ్లను తయారు చేయాలని రైల్వే ఆలోచిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. వివిధ రాష్ట్రాల నుండి వందే భారత్ రైలు స్లీపర్ కోచింగ్ కావాలని డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ ఆలోచన చేస్తున్నట్లు, దీనికి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేటాయించనున్నట్లు నిర్ణయించారు. ఈ కార్యక్రమం వీలైనంత తొందరలో 200 భారత్ స్లీపర్ రైల్వే రైళ్లను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీంతో, కాజీపేట పట్టణానికి అరుదైన గౌరవం దక్కుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వర్గీయులు



దేవరుప్పుల అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడిని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్ లో గల ఉషోదయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్ టీపీసీసీ ప్రతినిధులు ఎమ్మెల్యే శంకరయ్య ఎండి అవేజ్ శ్రీకాంత్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లాలోని సివిల్ సర్వీస్ సంఘాల ప్రతినిధులు సోషల్ కమ్యూనిటీ సంఘాల ప్రతినిధులు పార్టీ శ్రేణుల నుంచి జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తులు చేసుకునే వారితో నిర్వహించిన ముఖాముఖి అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వర్గీయులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సాంకేతిక నిపుణులుగా మునిగే సురేష్



జనగామ టౌన్ అక్టోబర్ 13మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 15 నుండి 19 వరకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 23 సంవత్సరాల జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామలోని స్కాలర్స్ గ్రామర్ హై స్కూల్ కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మునిగే సురేష్ ఎంపికయ్యారు. గతంలో కూడా సురేష్ ఎన్నో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సాంకేతికులుగా పనిచేయడం జరిగింది. వీరి ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్ తుమ్మ నీరజ జగన్మోహన్ రెడ్డి , ప్రిన్సిపల్ శ్రీమతి తోట మంజుల , జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, కార్యదర్శి గంగిశెట్టి మనోజ్ కుమార్, కోశాధికారి ఆవుల అశోక్, తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు గోరే సింగ్, కోశాధికారి కొండా రవి, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

# ఏజెన్సీలో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

**- వాగులు ప్రవహిస్తున్నాయి జాగ్రత్త**

**- ప్రజలు బయటకు రావద్దని అధికారుల హెచ్చరిక**



కొత్తగూడ, అక్టోబర్ 13(మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రం నుండి గంగారం ఇల్లందు ప్రధాన రహదారిపై బుర్కపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రెండు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని రాళ్లవాగు, బుర్కపల్లి వాగు, గాదేవాగు పొంగి ప్రవహిస్తుండడంతో బతుకమ్మ ఘాట్ పూర్తిగా నీట మునిగాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కొత్తగూడలో 91.2, గంగారం మండలంలో 88.4 వర్షపాతం నమోదయ్యాయి. వివిధ పాఠశాలలకు వెళ్లే ఉపాధ్యాయులు మండల కేంద్రంలోనే ఆగిపోయారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్ రాజు, ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా మండలాల్లోని భారీ వర్షాల కురుస్తున్నందున మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాగుల వద్ద పోలీస్ భారీ బందోబస్తుతో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, చేపల వేటకు వెళ్లకూడదని, ప్రజల చెరువులు, కుంటలు, కాలువలు, బ్రిడ్జిలు తదితర ప్రదేశాలలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని చెప్పారు. అవసరమైతే గ్రామ పంచాయతీ, మండల అధికారులకు తెలియజేయాలనీ సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తొట్ల రాజు యాదవ్



కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ నియమితులయ్యారు ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ కె ఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, అర్జున్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ బిల్లా రవీందర్, నీలం రజిని, వేణు యాదవ్, కుర్ల మోహన్, నాగరాజు, బైరి లింగమూర్తి, దువ్వ విజయ్, నవీన్ యాదవ్, వెనుకల విజయ్, యాదవ రెడ్డి, రాజారపు స్వామి, బషీర్, సంతోష్, పూనరాజు, జిట్టసంతి గౌతం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మేలుకొలుపు గీతాల మహోత్సవం

హనుమకొండ టౌన్, అక్టోబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య : ఓరుగల్లు నేల సాక్షిగా విద్యావేత్తలు, సంగీత విద్వాంసులు, సంఘ సంస్కర్తలు, కళా దిగ్గజ్జాలు, సమాజ సేవకులు అందరూ కలగలిసి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సమాజ మేలుకోలుపు గీతాల మహోత్సవాన్ని “ఓరుగల్లు గాన కళావైభవం” పేరుతో నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాగ్గేయకారుడు మైస ఎర్రన్న మన తెలంగాణ ప్రఖ్యాత కవులు రచించిన 100కు పైగా అద్భుతమైన మేలుకొలుపు గీతాలను ఏ సాహిత్య పుస్తకమూ చూడకుండానే, తన జ్ఞాపకశక్తితో, తన గళ మాధుర్యంతో,5 గంటల పాటు నిరవధికంగా ఆలపించబోతున్నారు. ఈ విశ్వవిఖ్యాత ప్రయోగం అక్టోబర్ 26, 2025 న కాలోజీ కళాక్షేత్రం, ఓరుగల్లు (హన్మకొండ) వేదికగా జరుగుతుంది. ఇది ఏ సంస్థగత కార్యక్రమం కాదు, ఏ వ్యక్తిగత ప్రదర్శన కాదు, ఇది సమాజ హితం కోరి ప్రేరేపితమైన జ్ఞాన - సంగీత యజ్ఞం అన్నారు. అందుకే మన అందరి బాధ్యత అని, ఈ మహత్తర కార్యానికి మనం సాక్షులుగా నిలవడం, ప్రతి పౌరుడు, తనతో ఉన్న స్నేహితులు, బంధువులు, విద్యార్థులు, కళాభిమానులను తీసుకువచ్చి ఈ అమూల్య సాహిత్య గాన న ప్రత్యక్షంగా ఆస్వాదించేలా చేయాలన్నారు. ఈ లైవ్ ప్రోగ్రాం చరిత్రలో నిలిచిపోయేలా మీ సహకారాన్ని, మీ దాతృత్వాన్ని అందించండి. మన అందరి సమిష్టి సంకల్పంతో ఓరుగల్లు పేరు మరింత గర్వకారణంగా మారి, కీర్తి పతాకం ఎగరాలని తెలిపారు.

# బీసీ సాధనలో కాంగ్రెస్ విఫలమైంది

**- బిజెపి మండల అధ్యక్షులు చందురాజు**

నెల్లికుదురు అక్టోబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) బీసీ సాధనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని భారతీయజనతాపార్టీ మండలఅధ్యక్షులు చందు రాజు యాదవ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూఇన్ని రోజులుగా భారతీయ జనతాపార్టీని బదనాంచేస్తూవీలైనన్ని సార్లు అణగతొక్కే ప్రయత్నంచేశారని,కోర్టు తీర్పుతో బిసి కులగణనలో లోపాలు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు.తమిళనాడులో కులగాణన జయలలితతో సాధ్యమైనప్పుడు,రేవంత్ రెడ్డికి ఎందుకు సాధ్యం కాదని విమర్శించారు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతమిళనాడుతో పాటుతెలంగాణ ను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చితేఅయిపోయేదని, ఎటువంటి సమస్య వచ్చేది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతసేపటికి బీజేపీపై విషం చిమ్ముతూనే ఉంటుందని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేక కులగణన చేయలేకపోయారని అన్నారు.బిజెపి అడిగే ఏ ప్రశ్నకు కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పలేరని అన్నారు.

# ముగ్గురు పిల్లల నిబంధన జీవోను ఎత్తివేయాలి ఎమ్మెల్యేకు వినతి



చిట్యాల, అక్టోబర్ 13 మేజర్ న్యూస్: స్థానిక ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన జీవోను ప్రభుత్వం ఎత్తివేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావుకు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిరిపురపు కుమారస్వామి, అజ్మీర నందునాయక్, మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న పలువురు ఆశావహులకు ముగ్గురు పిల్లల నిబంధన పెద్ద అడ్డంకిగా మారిందని తెలిపారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిబంధనను తొలగించినా, తెలంగాణలో మాత్రం దీనిని యథాతథంగా కొనసాగిస్తున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు పోటీకి అనర్హులు కావడంతో చాలా మంది ఆందోళన చెందుతున్నారు. ఈ నెల 16న మంత్రి వర్గ సమావేశంలో మాట్లాడి గతంలో ఇచ్చిన జీవోను రద్దు చేసి ముగ్గురు సంతానం కలవారు అర్హులుగా పొందప రచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కచ్చు శ్రీనివాస్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, దబ్బేట రవి ఉన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



కాజీపేట అక్టోబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) : హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని మడికొండ గ్రామంలో దక్షిణ కాశీగా పిలవబడుతున్న మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్ పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్, రాష్ట్ర ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ జిల్లా రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, రామాలయ చైర్మన్ పల్లపు అర్జున్, 64 డివిజన్ అధ్యక్షులు వసుకుల నాగరాజు, డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వసుకుల శంకర్, 64వ డివిజన్ అధ్యక్షులు కూర్ల మోహన్, డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, నగర ఉపాధ్యక్షులు శ్రీను వేణుగోపాల్, స్వామి, కళ్ళెపు నరేష్, గ్రామ అధ్యక్షులు దువ్వ విజయ్, సీనియర్ నాయకులు కొత్త కృష్ణారెడ్డి, బొజ్జ శ్రీనివాస్, పల్లపు రాజేందర్, కడమంచి సాయిలు, ఇంద్రమ్మ కమిటీ మెంబర్ వాస్కుల బిక్షపతి, వెనుకల వినయ్, జిట్ట చంటి, గుండాల గౌతం, పత్రి సామ్యూల్, చేపూరి అశోక్, పవన్, పసునూరి తదితరులు పాల్గొన్నారు.